నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

1

గురువారం | 23 జనవరి 2025 | www.navatelangana.com

కార్మిక, కర్షకుల గొంతుక నవతెలంగాణ

నవతెలంగాణ-మునిపల్లి



కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల స్వరమై నవతెలంగాణ దినపత్రిక ముందుకు సాగుతున్నదని కాంగ్రెస్ యువ నాయకులు తాటిపల్లి ప్రదీప్ రెడ్డి అన్నారు. నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉన్నది ఉన్నట్టుగా రాస్తూ.. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ పనిచేస్తున్నదన్నారు. అలాగే ఈ పత్రికలో వచ్చే శీర్షికలు వార్తలు ఆకర్షణీయంగా ఉంటాయన్నారు. ప్రజల గొంతుకగా ఉంటూ నిజాలను నిర్భయంగా రాస్తున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

కేతకీ ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-ఝరాసంగం



దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆల యన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావులు బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదామంత్రో చ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణా కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. వారితో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అర్చకులు శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ శివ కుమార్, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-సంగారెడ్డి



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి అని, పోలీసులకు మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు స్పోర్ట్స్ మీట్ అని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. సంగారెడ్డి పోలీస్ గ్రామంలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 28న కరీంనగర్ వేదికగా జరగనున్న 3వ రాష్ట్రస్థాయి పోలీసు స్పోర్ట్స్ మీట్‌కు సంగారెడ్డి జిల్లా నుండి వివిధ క్రీడలలో జట్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని నాలుగు సబ్-డివిజన్లు, ఆర్మడ్ రిజర్వ్ విభాగాలకు పోటీలను నిర్వహించి, షార్ట్ రన్, లాంగ్ రన్, లాంగ్ జంప్, హై జంప్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబ్బడీ, ఖో-ఖో, టాగ్ ఆఫ్ వార్ వంటి వివిధ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని, ఎంపికైన క్రీడాకారులను ఈ నెల 28న కరీంనగర్ లో జరగనున్న 3వ రాష్ట్రస్థాయి పోలీసు స్పోర్ట్స్ మీట్‌కు పంపిస్తామన్నారు. మారుతున్న పరిస్థితుల్లో పోలీసింగ్ అనేది చాలా సవాళ్ళతో కూడినదని, అలాంటి చాలెంజ్‌లను సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రజలకు మెరుగైన సేవలు అందిచాలంటే శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం కలిగి వుండటం పోలీసు సిబ్బందికి చాలా కీలకమని అన్నారు. రాష్ట్రస్థాయి పోలీసు స్పోర్ట్స్ మీట్ కు మరింత మెరుగైన సాధన చేసి రాష్ట్రస్థాయి పోలీసు స్పోర్ట్స్ మీట్ నందు సత్తా చాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, ఎఆర్. డియస్పీ నరేందర్, ఆర్ఐలు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, ఆర్.ఎస్ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఇష్ట' కళాశాలలో ట్రాఫిక్ అవర్నెస్ ప్రోగ్రాం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ఎస్పీ ఆదేశాలతో ఇష్ట జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం 'ట్రాఫిక్ అవర్నెస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి టౌన్ ఎస్ఐలు నరసింహులు, శంకర్ నాయక్ హాజరై మాట్లాడుతూ.. సమాజంలో భావి సమాజానికి వెన్నుముకగా ఉండే విద్యార్థులకు ప్రతీరోజు జరిగే రోడ్డు ప్రమాదాల గురించి వివరణ ఇచ్చారు. వాహనాలు నడపడానికి గల అర్హతలు, ప్రమాద నివారణ చర్యలు, టూ వీలర్, ఫోర్ వీలర్, సిక్స్ వీలర్, ఏ లైన్‌లో వెళ్లాలి.. వాహనం ఏలా నడపాలి, విత్ అవుట్ లైసెన్స్ వాహనం నడపటం వల్ల జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. డయల్ 100ని ఎలా వినియోగించుకోవాలో తెలియజేశారు. రోడ్డుపై పడి ఉన్నా క్షతగాత్రులను మానవతా దృక్పథంతో ఎలా కాపాడాలనే విషయాన్ని తెలిపారు. విద్యార్థులు చెడువ్యసనాల వల్ల తమ జీవితాలను నష్టపర్చుకోవడమే కాకుండా తల్లిదండ్రుల జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చుతున్నారు. ఈ కార్యక్రమంలో ఇష్ట జూనియర్ కళాశాల డైరెక్టర్ వినోద్‌కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి కిరణ్ రెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, వైస్ ప్రిన్సిపల్ షేక్ ఇబ్రహీం, కానిస్టేబుల్స్ కవిత, శిరీష, శేఖర్, కళాశాల లెక్చరర్ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మాక్స్ సొసైటీ డ్రైనేజ్ సమస్య పరిష్కరిస్తాం

నవతెలంగాణ-రామచంద్రాపురం



భారతినగర్ డివిజన్‌లోని మాక్స్ సొసైటీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం బుధవారం జల మండలి, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి పర్యటించారు. మ్యాక్ సొసైటీ కాలనీలో డ్రైనేజీ లీకేజీ సమస్య గురించి జలమండలి అధికారులతో పరిశీలించి మ్యాన్ హెూల్స్ శుభ్రం చేసి అవసరమున్న చోట పైపులైన్ సైజ్ పెంచి కొత్త డ్రైనేజ్ పైప్‌లైన్‌లకు ప్రతిపాదనలు పెట్టి సమస్యకు శాశ్వత పరిష్కరం చూపాలని జలమండలి అధికారులకు కార్పొరేటర్ ఆదేశించారు. అలాగే ఏంఎంటిపిఎస్ దగ్గర కల్వర్టు పనులకు ప్రతిపాదనలు, గుంతలు ఉన్న చోట ఇన్స్టెంట్ రిపేర్ టీం ద్వారా వెంటనే పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను కోరారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జల మండలి డీజీఎం శివ కృష్ణ, ఇంజినీరింగ్ అధికారులు ఏ.ఈ దివ్య తేజ, మ్యాక్ సొసైటీ కాలనీ డైరెక్టర్లు శ్రీనివాస్, రామా రావు, కాలనీ వాసులు పాపయ్య యాదిరెడ్డి, పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, సలీం తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి అండగా జిఎంఆర్ ఆరోగ్య బీమా

నవతెలంగాణ-రామచంద్రాపురం, పటాన్‌చెరు

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమ కోసం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అందించిన వ్యక్తిగత ఆరోగ్య భీమా జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలిచింది. రామచంద్రాపురానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కుమారుడు సుమంత్ రాజ్ ఇటీవల తీవ్ర అనారోగ్యా నికి గురై హైదరాబాద్‌లోని ప్రముఖ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ అందించిన ఆరోగ్య భీమా ద్వారా సుమారు 12.44 లక్షల రూపాయల ఆరోగ్య భద్రత సహాయం అందింది. గత సంవత్సరం క్రితం సైతం ఇదే జర్నలిస్టు కుటుంబ సభ్యులకు సుమారు రూ.6 లక్షల వరకు ఆరోగ్య బీమా పొందారు. జర్నలిస్ట్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

నాయీ బ్రాహ్మణులు రాజకీయంగా రాణించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

నాయీ బ్రాహ్మణులు రాజకీయాల్లో రాణించాలని తెలంగాణ నాయీ బ్రాహ్మణ సంఘం సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు మాణిక్ ప్రభు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలో నాయీ బ్రాహ్మణులు ఎక్కువగా ఉన్నా రాజకీయంగా అభివృద్ధి సాధించలేదన్నారు. ఐకమత్యంతోనే అభివృద్ధి సాధించగలమని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

మానసిక స్థితి సరిగ్గా లేని బాలిక అదృశ్యం

నవతెలంగాణ-పటాన్‌చెరు

మానసిక స్థితి సరిగ్గా లేని ఓ బాలిక అదృశ్యమైంది. పటాన్ చెరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న లక్ష్మి కూతురు తేజస్విని(15)కి మానసిక స్థితి బాగాలేదు. ఈనెల 21న తెల్లవారుజామున అందాజా మూడు గంటల సమయంలో తేజస్విని ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దాంతో తేజస్విని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఆసిఫ్ అలీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసినచో పటాన్ చెరు పిఎస్ మొబైల్ నెంబర్ 9440006561కు గాని 8332863767కి సమాచారం ఇవ్వాలన్నారు.

నేడు నేరడి గుంటకు మంత్రి రాక

నవతెలంగాణ-జోగిపేట

ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నేడు(గురువారం) అందోల్ మండలం నేరేడిగుంటలో జరిగే గ్రామసభకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరుకానున్నట్లు అధికార వర్గాలు ప్రకటించాయి. మధ్యాహ్నం 12.30 గంటలకు గ్రామసభలో మంత్రి పాల్గొననున్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

నవతెలంగాణ-మునిపల్లి

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత చదువులు చదివి ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు. మునిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులతో అవేర్నెస్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. ఈవ్ టీచింగ్, ర్యాగింగ్, సైబర్ నేరాలు, లవ్ అఫైర్స్, పోక్సోచట్టం, మైనర్ పాల బాలికల వివరాలు తదితర చట్టాల గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల సారథి.. సీపీఐ(ఎం)

కార్మిక హక్కులు.. సింగూరు జలాల పోరాటం

- భూ నిర్వాసితుల పక్షాన ఆందోళనలు
- పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని సమరశీల ఉద్యమాలు
- సంగారెడ్డి వరకు మెట్రో విస్తరణకు పాదయాత్ర
- సామాజిక వివక్ష, దాడులు.. బాధితులకు అండగా నిలిచిన సీపీఐ(ఎం)
- మహాసభల స్ఫూర్తితో మరిన్ని పోరాటాలు: జయరాజు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజాపోరాటాల సారథి సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లాలో అనేక ప్రజాఉద్యమాలు నడిపింది. కార్మికుల హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల పెంపు కోసం కొట్లాడి సాధించడంలో ముందుంది. ఇళ్లులేని పేదలందరికీ స్థలాలు, ఇళ్లివ్వాలని జిల్లా వ్యాప్తంగా సరశీలంగా ఉద్యమాలు నడిపింది. పారిశ్రామికంగా విద్య, వైద్య, రియల్ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న సంగారెడ్డి వరకు మెట్రో రైల్‌ను విస్తరించాలని పాదయాత్రలు, నిమ్జ్, ఎన్‌హెచ్ హైవేలు, ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని ఆందోళనలు చేసింది. జిల్లాలో ఇప్పటికే కొనసాగుతున్న సామాజిక వివక్ష, దాడులకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాటాలు చేసింది. బాధితుల పక్షాన కొట్లాడి న్యాయం చేకూరేలా చూసింది. బలమైన ప్రజా పునాధిని పెంచుకుంటూ జిల్లా వ్యాప్తంగా పార్టీ నిర్మాణాన్ని పెంచుకుంటున్న సీపీఐ(ఎం) తొలిసారిగా సంగారెడ్డిలో రాష్ట్ర 4వ మహాసభలకు ఆతిధ్యమిస్తోంది. ఈ సందర్భంగా జిల్లాలో ఆ పార్టీ నిర్వహించిన పోరాటాల ప్రస్థానం.



సింగూరు జలాల పోరాటం..

సింగూరు జలాలు మెతుకు సీమ మెదక్ జిల్లా హక్కు అంటూ నినదిస్తూ సీపీఐ(ఎం) చేపట్టిన పాదయాత్ర ప్రభుత్వాన్నే కదిలించింది. సింగూరు జలాల్ని ఈ ప్రాంతానికి కాకుండా హైదరాబాద్‌కు తీసుకెళ్తున్న పాలకులు స్థానిక ప్రజలకు తాగు, సాగు నీటి అవసరాలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. పాలకుల దశాబ్దాల నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ సింగూరు జలాల్ని మెదక్, సంగారెడ్డి జిల్లా బీడు భూములకు సాగునీరు, గొంతెండుతున్న జనాలకు తాగునీటికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) పాదయాత్ర చేసింది. ఊరూరు తిరిగి ప్రజల్ని చైతన్యం చేసింది. సీపీఐ(ఎం) పోరాటం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమవ్వడంతో పాలకుల్లో చలణం వచ్చింది. సింగూరు జలాల్ని జిల్లా అవసరాలకు కేటాయింపులు చేశారు. అదే విధంగా నారాయణఖేడ్, జహీరాబాద్ కరువు ప్రాంతానికి సాగునీరు ఇవ్వాలని కూడా అనేక ఆందోళనలు చేశారు. సీపీఐ(ఎం) పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్టు పథకాల్ని మంజూరు చేసి శంఖుస్థాపన చేశారు.

సంగారెడ్డి వరకు మెట్రో విస్తరణ కోసం పాదయాత్ర

సంగారెడ్డి జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధిస్తుంది. ఇంటర్నేషనల్ స్కూల్స్, ఆరేడు మెడికల్ కళాశాలలు, పెద్దపెద్ద అపార్ట్‌మెంట్స్ విస్తరిస్తున్నాయి. దీంతో సంగారెడ్డి చుట్టుపక్కల ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. విస్తరిస్తున్న అవసరాల మేరకు రవాణా సదుపాయాల్లేవు. రెండు జాతీయ రహదారుల్లోనిత్యం వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ సమస్యలతో ప్రయాణం గడ్డుగా మారింది. ప్రత్యమ్నాయంగా రవాణా అవసరాల కోసం మెట్రో విస్తరణ జరగాలని సీపీఐ(ఎం) అనేక రూపాల్లో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లింది. అయినా పట్టించుకోకపోవడంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేశారు. ప్రజాప్రతి నిధులు, అధికారులకు వినతిపత్రాలిచ్చారు. ఫలితంగా గత, ప్రస్తుత ప్రభుత్వాలు మెట్రోవిస్తరణ చేస్తామని ప్రకటించాయి.

కార్మికుల హక్కులు, కనీస వేతనాలకై పోరాటాలు

పారిశ్రామిక ప్రాంతంలో లక్షలాది మంది కార్మికులు కనీస సదుపాయాలు, వేతనాల్లేక శ్రమ దోపిడికి గురవుతున్నారు. దోపిడికి గురవుతున్న కార్మికుల్ని చైతన్య పర్చిన సీపీఐ(ఎం) పరిశ్రమల్లో యూనియన్లు పెట్టి కనీస వేతనాలు పెంచేందుకు మెరుగైన వేతన ఒప్పందాలు చేసిన చరిత్ర సీపీఐ(ఎం)కు ఉంది. వందలాది పరిశ్రమల్లో యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో ఎర్రజెండా విజయబావుట ఎగరేసిన పరిస్థితి ఉంది. గెల్చిన కంపెనీల్లో చారిత్రాత్మక వేతన ఒప్పందాలు చేసిన ఫలితంగా వేలాది మంది కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు దోహదపడింది. జహీరాబాద్, పటాన్‌చెరు, సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట, హత్నూర, గడ్డపోతారం, ఖాజీపల్లి, బొల్లారం, చౌటకూర్, పుల్కల్ వంటి ప్రాంతాల్లోనే పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని అనేక పోరాటాలు నడిపారు. లక్షలాది మంది వలస కార్మికులకు కనీస సదుపాయాలు, వేతనాల కోసం ఉద్యమాలు చేశారు.

భూ నిర్వాసితుల పక్షాన ఆందోళనలు

నిమ్జ్ పేరిట 12 వేల ఎకరాల భూముల్ని రైతుల నుంచి సేకరించారు. పంట భూముల్ని అప్పనంగా ప్రభుత్వం తీసేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ నిర్వాసితుల పక్షాన సీపీఐ(ఎం) సమరశీలంగా పోరాడింది. జహీరాబాద్ ప్రాంతంలోని రైతుల్ని సమీకరించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని పోరాడి ఇప్పించడంలో సీపీఐ(ఎం) ముందుంది. ఇప్పటికీ నిర్వాసిత గ్రామాల్లో సీపీఐ(ఎం) జెండా వేలాది మంది పోరాటాల్లోకి వస్తున్న పరిస్థితి ఉంది. అదే విధంగా జాతీయ రహదారులు, ట్రిబుల్ ఆర్ పేరిట పంట పొలాలు, వాణిజ్య సముదాయాలున్న భూముల్ని లాగేసుకోవడంతో రైతులు వీధిన పడే పరిస్థితులేర్పడాయి. నిర్వాసితుల పక్షాన రాజీలేని పోరాటం చేసి కొట్లాడారు.

సామాజిక వివక్ష, దాడులకు వ్యతిరేకంగా

జిల్లాలో ఇప్పటికీ భూస్వామ్య బావజాలం బలంగా ఉంది. అనేక ప్రాంతాల్లో దళితుల పట్ల వివక్ష కొనసాగుతుంది. సదాశివపేట, నారాయణఖేడ్, కోహీర్, ఆందోల్ వంటి ప్రాంతాల్లో దళితుల పట్ల వివక్ష చూపుతు దాడులకు పాల్పడ్డ సంఘటనలున్నాయి. గ్రామ బహిష్కరణ చేశారు. కోహీర్ మండలంలో అగ్రకుల యువతిని పెళ్లి చేసుకున్నందున దళిత యువకుడి తండ్రి నర్సింహులు కొట్టి చంపారు. సదాశివపేట మండలంలో దళితుల్ని మూడనమ్మకాల పేరిట చెట్టుకు కట్టేసి కొట్టారు. అనేక గ్రామాల్లో దేవాలయాల్లోకి రానివ్వలేదు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దళితుల్ని సమీకరించి ప్రతిఘటనా పోరాటాలు చేశారు.







మహాసభల స్ఫూర్తితో సమరశీల ఉద్యమాలు



ఈనెల 25నుంచి 28 వరకు సంగారెడ్డిలో తొలిసారి రాష్ట్ర 4వ మహాసభల్ని నిర్వహిస్తున్నాం. రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాల్ని చర్చిస్తాం. మహాసభలు రూపొందించే పోరాట కర్తవ్యాల్ని రాబోయే కాలంలో అమలు చేసేందుకు సమరశీల ఉద్యమాలకు సిద్ధమవుతాం. కార్మికులు, కర్షకులు, రైతులు, దళితులు, గిరిజనులు, మహిళల సమస్యలపై నిరంత పోరాడే పార్టీగా సీపీఐ(ఎం) ఉన్నది. మహాసభల జయప్రదం కోసం ప్రజలు పెద్ద ఎత్తున సహకరిస్తున్నారు. ప్రజలు చూపుతున్న ఆధరణ రాబోయే కాలంలో చేపట్టే పోరాటాలకు మద్దతుగా నిలుస్తుంది. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సీపీఐ(ఎం) మరింత సమరశీలంగా పోరాడేందుకు రాష్ట్ర మహాసభలు స్ఫూర్తినివ్వనున్నాయి.

– గొల్లపల్లి జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

మెగా జాబ్‌మేళాకు దరఖాస్తుల వెల్లువ

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలో నేడు(గురువారం) నిర్వహించతలపెట్టిన మెగా జాబ్‌మేళాకు దరఖాస్తుల వెల్లువ వస్తున్నదని నిర్వాహకులు మహమ్మద్ తన్వీర్, మహమ్మద్ ఇమ్రాన్‌లో తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ.. మాజీ మంత్రి కీర్తిశేషులు మహమ్మద్ ఫరీదోద్దీన్ జ్ఞాపకార్థం ఈనెల 23న జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు వివిధ పరిశ్రమలు, ప్రభుత్వ అనుబంధ సంస్థల నుంచి కూడా ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఈ జాబ్‌మేళాకు ఇప్పటికే 110 పరిశ్రమల వివిధ సంస్థల ప్రభుత్వ అనుబంధ సంస్థల నిర్వాహకులు, వారి హెచ్ఆర్ సిబ్బంది ఉద్యోగాల కల్పనకు ముందుకు వచ్చారన్నారు. దిగ్గజ కంపెనీ ఎల్ఐసి, ఎంఆర్ఎఫ్ కూడా జాబ్ మేళాలో ఉద్యోగాలు కల్పించేందుకు వస్తున్నారన్నారు. నిరుద్యోగులు ఈ జాబ్‌మేళాను వినియోగించుకొని ఉద్యోగాలు పొందాలని విజ్ఞప్తి చేశారు. దిగ్గజ కంపెనీలు జహీరాబాద్ లాంటి మారుమూల ప్రాంతాలకు వచ్చి తమ పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు రావడం ఎంతో హర్షణీయమన్నారు. ఇప్పటికే ఎంతోమంది యువకులు తమ బయోడేటా పత్రాలతో వస్తున్నారని.. వారందరూ కూడా నేడు ఉదయం 8 గంటల నుంచి స్థానిక ఫ్రెండ్స్ ఫంక్షణాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. అక్కడ పరిశ్రమల నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఇంటర్వ్యూలో పాల్గొని తమ ఉద్యోగాలను ఎంపిక చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలి







నవతెలంగాణ-మునిపల్లి, కోహీర్, ఝరాసంగం

ఈనెల 25న సంగారెడ్డిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సిములు అన్నారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా పార్టీ ప్రచార రథం జీపుజాత బుధవారం మునిపల్లి, కోహీర్, ఝరాసంగం మండలాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25 నుంచి 28 వరకు రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయన్నారు. 25న భారీ బహిరంగ సభ పీఎంఆర్ గార్డెన్‌లో ఉంటుందని.. ఈ సభకు పార్టీ కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు కామ్రేడ్ బృందాకారత్, పొలిట్ బ్యూరో సభ్యులు కేంద్రబివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు నాగయ్య సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, ఎస్.వీరయ్య, చుక్కా రాములు, జిల్లా కార్యదర్శి జయరాజ్ తదితరులు హాజరవుతార న్నారు. కాబట్టి ఈ సభకు ప్రజలు, కార్మికులు, కర్షకులు, వృత్తిదారులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మునిపల్లి నాయకులు రమేష్‌గౌడ్, నర్సింలు, మల్లేశం, ప్రభాకర్, చంద్రయ్య, ప్రభాకర్ నగేష్, శివ య్య, ప్రజానాట్యమండలి కళాకారులు రాజు, యేసు, కోహీర్‌లో శ్రీనివాస్, రచన్న, నర్సింలు, మహేష్, ఝరాసంఘంలో నాయకులు రాజు, యేసు, ప్రవీణ్, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాల పుస్తకాలు కోర్టు గ్రంథాలయానికి అందజేత

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్లో ఉన్న గ్రంథాలయానికి నూతన క్రిమినల్ మేజర్ చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్షా సంహిత, భారతీయ సాక్ష్యముల చట్టంతో పాటు భారత రాజ్యాంగం నూతన పుస్తకాలను ప్రముఖ న్యాయవాది మొహమ్మద్ నిజాముద్దీన్ రషీద్ గ్రంథాలయ కార్యదర్శి అంజనేయులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయాలు సమాజంలో చాలా ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయ న్నారు. 'నా దృష్టిలో గ్రంథాలయాలు జ్ఞాన ప్రాప్తి భాండాగారాలు', గ్రంథాలయాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కందుకూరి విరేశలింగం పంతులు చెప్పిన సూక్తి "చిరిగిన చొక్కా అయిన తొడుక్కో కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో' అని గుర్తుచేశారు. గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నేడు గ్రంథాలయానికి తోచిన సహాయం చేస్తున్నానని.. గతంలో కూడా చేశాను, భవిష్యత్తులో కూడా సాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రంజిత్, మనోహర్, రాజశేఖర్, వెంకటేష్, శ్రీనివాస్, భాస్కర్, సుభాష్ చందర్, రవికుమార్, దత్తాత్రి, అదీల్, శ్రీకాంత్, తుల సిరాం, చందర్ నాయక్, విశ్వంబర్, రామకృష్ణ, చిత్ర, మహేశ్వరి మరియు తదితరులు పాల్గొన్నారు.

లీ ఫార్మా పరిశ్రమ కార్మికుడి మృతి

- పరిశ్రమలో అస్వస్థతకు గురైన కార్మికుడు
- విశ్రాంతి ఇచ్చి ఇంటికి పంపిణీ యాజమాన్యం
- ఇంటికి వెళ్లగానే వాంతులతో చేసుకుని స్పృహ తప్పిపోగా..
- ఆసుపత్రికి తీసుకెళ్లిన తోటి కార్మికులు..
- అప్పటికే మృతి చెందినట్టు వైద్యుల నిర్ధారణ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



సంగారెడ్డి జిల్లా కాజిపల్లి పారిశ్రామికవాడలోని లీ ఫార్మా పరిశ్రమలో ఓ కార్మికుడు ఫిమ్స్ పీల్చి అస్వస్థతకు గురై మృతి చెందాడు. తోటి కార్మికులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లీ ఫార్మా కంపెనీలో పనిచేస్తున్న మనోజ్(26) మంగళవారం బి షిఫ్ట్‌కి వెళ్లాడు. సాయంత్రం ఎనిమిది గంటల సమయంలో సెంటర్ ఫ్యూజ్ చేస్తున్న సమయంలో ఫిమ్స్ పీల్చి అస్వస్థకు గురయ్యాడు. దాంతో పరిశ్రమ యాజమాన్యం కేవలం విశ్రాంతి ఇచ్చి ఇంటికి పంపించేశారు. అయితే అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా వాంతులు చేసుకుని స్పృహ కోల్పోయాడు. తోటి కార్మికులు హాస్పిటల్‌కి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. గతంలో చాలాసార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నా.. పరిశ్రమ భద్రత అధికారులు చూచి చూడనట్టుగా వ్యవహరించడంతోనే భద్రతా ప్రమాణాలు పాటించడంలో విఫలమయ్యారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్పందించి పరిశ్రమ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

– సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య



మనోజ్ మృతి పై సమగ్ర విచారణ జరగాలని మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. లీఫార్మ పరిశ్రమ కార్మికుల భద్రత పట్ల కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందన్నారు. కార్మికుల శ్రమదోపిడికి పాల్పడు తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేసున్నదన్నారు. మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని.. లేని యెడల పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

మహిళా హక్కుల కోసం సీపీఐ(ఎం) పోరాటాలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



మహిళలపై జరుగుతున్న దాడులు, వివక్షతను నిర్మూలించేందుకు పోరాటాలు చేస్తున్న మహిళా సంఘాలకు అండగా నిలబడుతూ.. సీపీఐ(ఎం) ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తున్నదని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు నాయిని లలిత అన్నారు. సంగారెడ్డిలో జరగబోతున్న పార్టీ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని బీరంగూడలో మహిళలతో కలిసి గోడ పత్రికను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న దాడులు, వివక్షత, వేధింపులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళలు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నారన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళల పట్ల ఈ ప్రభుత్వాలు, పాలకులు అనుసరిస్తున్న తీరు పట్ల సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రత్యక్ష పోరాటాలు చేస్తున్నదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని, పురుషులతో సమానంగా మహిళలకు వేతనాలు ఇవ్వాలని, పని ప్రదేశాలలో మహిళల పట్ల వేధింపులు ఆపాలని స్కీము వర్కర్ల సమస్యల మీద పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నదన్నారు. అలాంటి పార్టీకి సంబంధించిన రాష్ట్ర మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని.. మొదటి రోజున జరిగే బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి మహిళలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ బీరంగూడ శాఖ కార్యదర్శి జి సునీత, సభ్యులు పద్మావతి, మల్లేశ్వరి, లక్ష్మి, సరస్వతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పాత పంటల రక్షణకు డీడీఎస్ కృషి అభినందనీయం



నవతెలంగాణ-జహీరాబాద్

పాత పంటల రక్షణకు గత 25ఏండ్లుగా డీడీఎస్ సంస్థ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని ఎస్ఐ కాశీనాథ్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలో పాత పంటల జాతరను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఒకప్పుడు పాత పంటలను నిరుపేదల ఆహారంగా భావించేవారు వారని.. కానీ ప్రస్తుతం ధనవంతులే అధికంగా పాత పంటల విత్తనాలను, ఆహార పదార్థాలను నిత్య ఆహారంలో భాగం చేసుకుంటున్నారన్నారు. నిరక్షరాస్యులైన డీడీఎస్ సంఘ సభ్యులు తృణధాన్యాల విశిష్టతను, విత్తనాల నిలువను దేశ విదేశాల్లో కూడా చాటి చెప్పడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న వారికి ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందన్నారు. డీడీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.దివ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో నిరక్షరాస్యులైన దళిత కుటుంబాలను డీడీఎస్ సంస్థ ఒక వేదిక మీదికి తీసుకువచ్చి వారందరికీ కావాల్సిన సౌకర్యాలను కల్పించి చిరుధాన్యాలను నాటేందుకు కృషి చేస్తున్నదన్నారు. వారు పండించిన పంటలను సంస్థ తరపునుంచి కొనుగోలు చేసి వివిధ ఆహార పదార్థాలను తయారు చేసి పట్టణ ప్రాంతాల్లో విక్రయిస్తున్నదన్నారు. పట్టణ ప్రాంతంలో డీడీఎస్ ఉత్పత్తులకు విశేష ఆదరణ లభిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో డిడిఏ సంఘ సభ్యులు మాణిక్యం, జాతర కోఆర్డినేటర్లు వినయ్ కుమార్, మంజుల, అల్గోల్ నరసమ్మ ,జనరల్ నరసమ్మ, పూలమ్మ, అనురాధ, విజయలక్ష్మి, చుక్కమ్మ బాలయ్య, నర్సింలు, ప్రలహాబాద్ తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్‌లో మహిళలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న మహిళలకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా టైలరింగ్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి కల్పనా శిక్షణ కేంద్రం డైరెక్టర్ వంగా రాజేంద్రప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని వారు ఈ శిక్షణకు అర్హులు కారు అని చెప్పారు. తెల్లరేషన్ కార్డు కలిగి, 18 నుంచి 45 ఏండ్ల మధ్య వయస్సున్న మహిళలు ఇందుకు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత గల సర్టిఫికెట్లు తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డ్, 4 పాస్ ఫొటోలతో సంప్రదించాలన్నారు. సంగారెడ్డిలోని బైపాస్ రోడ్డులో గల స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. దరఖాస్తులను 9704446956, 94901 29839 కు వాట్సాప్ కూడా చేయవచ్చు అన్నారు. ఫిబ్రవరి 6 నుంచి నెల రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో వసతి, భోజనం పూర్తిగా ఉచితమన్నారు. మెదక్, సంగారెడ్డి జిల్లా వాసులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. మహిళలకు టైలరింగ్‌లో నైపుణ్య శిక్షణతో పాటు వ్యాపార నిర్వహణ అభివృద్ధి ఖాతాల నిర్వహణ సంభాషణ నైపుణ్యాలలో శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత టైలరింగ్ కిట్టు అందజేస్తుందన్నారు.

పేదల వైద్యానికి భరోసాగా సీఎం సహాయ నిధి

నవతెలంగాణ-జహీరాబాద్



పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా కల్పిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల రెడ్డి అన్నారు. జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామానికి చెందిన కె.గోవర్ధన్‌కి రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలు డబ్బులు లేక కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని.. అలాంటి వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతో తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ చంద్రశేఖర్‌రెడ్డి, చిరాగ్‌పల్లి మాజీసర్పంచ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నారాయణ పాఠశాలలో ఘనంగా మాస్టర్ చెఫ్ ప్రోగ్రాం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చెఫ్ వేషధారణలో స్వయంగా తయారు చేసిన హెల్తీ ఫుడ్ పాఠశాలలో ప్రదర్శించారు. ముఖ్యఅతిథులు పరిశీలించి రుచి చూశారు. ఉత్తమ వంటకాలను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎంఈఓ విద్యాసాగర్, నారాయణ పాఠశాల జీఎం వేణుగోపాల్ రెడ్డి, ఏజీఎం వల్లి కుమార్, ప్రిన్సిపల్ లక్ష్మణ్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్‌సిఓ రాధిక, విపి తేజస్విని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రావి, బాదం ఆకుపై నేతాజీ చిత్రం





నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నేడు(గురువారం) నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆర్టిస్ట్ శివకుమార్ రావి, బాదం ఆకుపై సుభాష్ చంద్రబోస్ చిత్రపటాన్ని వేశారు. అంతే కాకుండా వివిధ కళా రూపాల్లో నేతాజీ చిత్రపటాన్ని గీశారు. ఈ చిత్రపటాలను సుభాష్ చంద్రబోస్ అంకితం చేస్తున్నట్టు శివకుమార్ తెలిపారు.



అంత్యక్రియల్లో పాల్గొన్న షెట్కార్ కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని చాప్ట(కే) గ్రామానికి చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేరికర్ నందు తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొని గురువారం జరిగిన అంత్యక్రియలో ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు దంపతులు, మాజీ సర్పంచ్ మాలదేవి నాగేష్ షెట్కార్, పీసీసీ సభ్యులు వర్ష శ్రీనివాస్ దంపతులు , సాగర్ షెట్కార్, గ్రీష్మ షెట్కార్ పాల్గొని భౌతిక దేహానికి నివాళ్లర్పించారు.



మండల వనరుల కేంద్రానికి కుర్చీల వితరణ

నవతెలంగాణ-మునిపల్లి

మండల వనరుల కేంద్రానికి టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో యాభై కుర్చీలను వితరణ చేశారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నీలి లక్ష్మణ్, గల్లా సంతోషమ్మ ఆధ్వర్యంలో కుర్చీలను అందించడం అభినందనీయమని మండల విద్యాధికారి భీంసింగ్ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులను అభినందించారు. సంఘాలు అంటే ఉపాధ్యాయుల హక్కుల కోసమే పనిచేస్తారు.. కానీ టీపీటీఎఫ్ కొత్త ఒరవడికి నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భీంసింగ్, నోడల్ అధికారి భాస్కర్ టీపీటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, సంతోషమ్మ సంఘం సభ్యులు గోవర్ధన్, అమినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

ఎల్ఐసీ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యూనియన్ నాయకులు అశోక్ డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోవడంతో జహీరాబాద్ పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయం గేట్ ఎదుట ఉద్యోగులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జహీరాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. తమ సంఘానికి చట్ట బద్ధ గుర్తింపు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న క్లాస్ -3, క్లాస్-4 ఉద్యోగుల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు బీమా మొత్తం పై చెల్లిస్తున్న జీఎస్టీని ఎత్తివేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మాణ య్య, సాయి హరి, చంటి, బి.అశోక్, రాజ్ శేఖర్, రామకృష్ణ, నర్సిములు, మధుసూధన్, విష్ణు, మార్కండేయులు, జె.జమున తదితరులు పాల్గొన్నారు.



ఉర్సు ఉత్సవాల్లో ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రంలోని హజ్రత్ ఫతే ఖాన్ సాహెబ్ మజ్జూబ్ రహెమాతుల్లాఅ లైహి 140వ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో పూల చాదర్‌ని సమర్పించి దర్గాలో నిర్వాహకుల సమక్షంలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు, శ్రీధర్ మహేంద్ర,ఉపాధ్యక్షులు సజ్జాద్ ఖాన్, మాట్లాడుతూ.. హజ్రత్ ఫతే ఖాన్ సాహెబ్ మజ్జూబ్ రహెమాతుల్లాఅ లైహి ఉత్సవాలకు వచ్చే భక్తులకు దర్గా కమిటీ ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లు వైభవంగా ఉన్నాయన్నారు. దర్గాను మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫోరమ్ నాయకులని దర్గా కమిటీ నిర్వాహకులు గులం సమద్ సందాని, వారి బృందం అడ్వకేట్‌లు, మహబూబ్ అలీ, మొహమ్మద్ అలీ, మాజీ సర్పంచ్ వజీర్ అలీ, జుబెర్ మీరాజ్ హష్మీలు పూలమాల వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, సహ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇది నిరంతర ప్రక్రియ

ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు : కలెక్టర్ క్రాంతి

రెండో రోజు గ్రామసభలు..

పలు చోట్ల ప్రజల నిరసనలు..



















నవతెలంగాణ-చౌటకూర్

ప్రజలెవరూ ఆందోళన చెందొద్దని.. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని.. ఇది ఒక నిరంతర ప్రక్రియ అని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. చౌటకూర్ మండలం బద్రిగూడెంలో బుధవారం రెండోరోజు ఏర్పాటు చేసిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రజాపాలన సందర్భంగా ఈనెల 26 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ది పొందేందుకుగాను అర్హులైన ప్రతీ ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ముసాయిదా జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. అర్హత కలిగిన వారందరూ కూడా మళ్ళీ గ్రామ సభలో లేదా ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ది చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు గ్రామాల్లో అర్హులైన వారు ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునేలా విద్యావంతులు, యువకులు, గ్రామ పెద్దలు చొరవ చూపాలని సూచించారు. ప్రతీ రైతుకు ప్రభుత్వం రైతు భరోసా కింద ఏడాదికి ఎకరానికి రూ.12,000 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తు న్నదన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి రూ.12 వేలు అందిస్తున్నట్టు చెప్పారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. తహసీల్దార్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. రేషన్‌కార్డులు అందించేందుకు పారదర్శకంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం ప్రభుత్వం అర్హులైన సభ్యులకు సర్వే ఆధారంగా ఎంపిక చేసిన లబ్దిదారుల వివరాలను వార్డు, గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపిస్తున్నట్టు తెలిపారు. లబ్దిదారుల పేర్లు లిస్ట్‌లో రాకపోతే ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, మళ్లీ దరఖాస్తుచేసుకోవచ్చని, సంబంధిత సమస్యలను పరిష్కరించ డానికి అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ది చేకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఆర్డిఓ పాండు, మండల వ్యవసాయ అధికారిని ప్రవీణ, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని తాడ్దాన్‌పల్లిలో నిర్వహించిన గ్రామసభకు ముఖ్యఅతిథిగామండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా బుధవారం ఇందిరమ్మ ఇండ్లకు ఆరు దరఖాస్తులు, రేషన్‌కా ర్డుకు 8 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిద్ధమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండి రసూల్, బేగరి బాల్‌రాజ్, అంజమ్మ గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట మున్సిపాల్టీ పరిధిలోని రెండవ వార్డు శివపురి కాలనీలో నిర్వహించిన వార్డు సభలో తెలంగాణ రాష్ట్ర మౌలికల సదుపాయాల సంస్థ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదన్నారు. డబల్ బెడ్ రూము ఇండ్లు ఇస్తామని మోసం చేశారన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలను అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, వార్డ్ కౌన్సిలర్ పరంజ్యోతి,మున్సిపల్ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్‌లు అన్నారు. మండల పరిధిలోని ఎల్గోయి, పోట్‌పల్లి, తుమ్మన్ పల్లి, సిద్దాపూర్, జునేగావ్, బొప్పన్ పల్లి, దేవరంపల్లి, భోజన నాయక్‌తాండా గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. పొట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని లబ్దిదారులు అధైర్య పడొద్దన్నారు. లిస్ట్‌లో పేర్లు లేని వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమల రావు, ఎంపిడివో సుధాకర్, ఆర్ ఐ రామారావు, ఎపివో రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ సెటకార్, వైస్ చైర్మెన్ దారం శంకర్ సెట్, కమిషనర్ జగ్జీవన్ అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో మున్సూరు, 5,6,7, 8 వార్డుల్లో బుధవారం ప్రజాపాలన వార్డు సభలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన వారు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, తాహెర్ మండల అధ్యక్షులు, పండరి రెడ్డి మాజీ ఎంపీ టీసీ, రామకృష్ణ, వివేకానంద, రాజేష్, నర్సింలు, సద్దాం, మున్సిపల్ మేనేజర్ శివ, గ్రామ నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : నిమ్జ్ భూములు కోల్పోయిన రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని మెటల్ కుంట గ్రామస్తులు గ్రామసభలో తహసీల్దార్, ఎంపీడీవో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నిమ్జ్ రైతులకు రైతు భరోసా పథకంలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చీకుర్తి, ముంగి, హద్నూర్, గుంజేటి, గంగ్వార్ తదితర గ్రామాల్లో గ్రామసభలు సాదాసీదాగా జరిగాయి. పథకాల లబ్దిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. ప్రజల వద్ద నుంచి అభ్యంతరాలు స్వీకరించారు. డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి మాట్లాడుతూ.. అర్హులు ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు గ్రామసభలు దరఖాస్తు చేసుకుంటే అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భూపాల్, ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్లు సాబేర్ హుస్సేన్, అవినాష్ వర్మ, గణేష్ కుమార్, అధికారులు సాయిలు, వివేక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన రెండోరోజు గ్రామసభ రసాభాసగా మారింది. కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి.. అర్హులైన వారి పేర్లు జాబితాలో లేకపోవడంతో గ్రామస్తులు అశోక్ పాటిల్, దిగంబర్ కొంతమంది గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి, అధికారులపై మండిపడ్డారు. అర్హుల పేర్లు ఎందుకు లేవని ప్రశ్నించారు. కాగా అంతకుముందు పథకాలకు సంబంధించిన లబ్దిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు.

మునిపల్లి : మండలంలోని తక్కడపల్లిలో నిర్వహించిన గ్రామసభలో వ్యవసాయ మార్కెటింగ్ చైర్మెన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ పథకాలు నిరంతరం కొనసాగుతాయని.. లిస్టులో పేరు లేని వారు ఆందోళన చెందవద్దన్నారు. ఎంపిక కాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, టెక్నిక్ అసిస్టెంట్ మహబూబ్, మెటర్నిటీ అసిస్టెంట్ ఆసిఫ్, అస్వర్ సిద్దిఖీ, గ్రామ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మండలంలోని చిన్న చెల్మెడా గ్రామంలో గ్రామసభ కార్యక్రమాన్ని డిప్యూటీ తహసీల్దార్ కృపానందం ప్రారంభించారు. ఎన్నికల సమయంలో వితంతుల, వృద్ధాప్య పింఛన్ రెండు వేల నుంచి నాలుగు వేలకు పెంచుతామని చెప్పి.. అమలు చేయలేదని.. అలాగే రెండు లక్షల రైతు రుణమాఫీ ఇప్పటివరకు చేయలేదని అధికారులను గ్రామస్తులు ప్రశ్నించారు. ఈ విషయమై డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. మండలంలోని మేళా సంఘం గ్రామంలో పంచాయతీ అధికారి అండాలమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ ప్రారంభించారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఎంపికైన లబ్ది దారుల వివరాలు చదివి వినిపించారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను గూర్చి చర్చించారు.

మనూర్ : నాగలిగిద్దా, మనూర్ మండలాల పరిధిలోని కారముంగి, గోందేగామ, రాణపూర్ తదితర గ్రామాల్లో బుధవారం రెండోరోజు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాల్టీగా తెల్లాపూర్

- ప్రతీ వార్డును అభివృద్ధి చేశాం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.17.82కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-రామచంద్రాపురం



తెల్లాపూర్ మున్సిపాల్టీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు రూ.200 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో రూ.17.82 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మెన్ రాములు గౌడ్‌తో కలిసి బుధవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజలందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల ఆర్థిక అభ్యున్నతి, అభివృద్ధికి పాటుపడిన వారే నిజమైన నాయకులన్నారు. తెల్లాపూర్ మున్సిపాల్టీగా ఏర్పడిన అనంతరం ప్రతీ వార్డులో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు, రేడియల్ రోడ్లు, మున్సిపల్ కార్యాలయం, జలమండలి రిజర్వాయర్లు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేశామన్నారు. పార్టీలకు అతీతంగా అందరి సహాయ సహకారాలతో తెల్లాపూర్ అభివృద్ధి జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు వేరు.. ఎలక్షన్‌లు వేరు.. అభివృద్ధి వేరు అని అన్నారు. భవిష్యత్తులోనూ మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఒకే రోజు రూ.17 కోట్ల 80 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు పదవీ కాలం పూర్తి అయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సహకరించాలని, అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఐబీ నుంచి ర్యాలీగా వెళ్లి న్యూ బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు టి.సందీప్ మాట్లాడుతూ.. ఆరేండ్లుగా విద్యార్థులకు ఫీజులను చెల్లించడం లేదన్నారు. ఏడాదికి నాలుగు లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్స్‌ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని.. వారికి ఏడాదికి మూడు వేల కోట్లు అవసరమవుతా యన్నారు. 2019 నుంచి ఇప్పటివరకు బకాయిలు పేరుకుపోయాయన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో 80శాతం మంది విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్‌పై ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నార న్నారు. సకాలంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో..విద్యార్థులు సర్టిఫికెట్స్‌కు కళాశాలకు వెళితే కళాశాల యాజమాన్యం ఫీజు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని అంటు న్నదన్నారు. దాంతో విద్యార్థులు తల్లిదండ్రులు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నార న్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు మొత్తాన్ని చెల్లించాలని.. లేనియెడల పెద్దఎత్తున విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు జిల్లా నాయకుల సిద్ధు, అనిల్, శ్రీనిధి, మల్లేశ్వరి, శ్రీకాంత్,బన్నీనర్సింలు, సాయి కృష్ణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా ఉగాది తర్వాత అంటారా?

నవతెలంగాణ-సంగారెడ్డి



సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా అన్నారు.. ఇప్పుడు ఉగాది తరువాత' అని అంటారా అంటూ సంగారెడ్డి ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ ఎద్దేవా చేశారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలన్నారు. ఎకరం లోపు భూమి ఉన్న వారిని కూడా వ్యవసాయ కూలీలుగా గుర్తించాలని, వ్యవసాయ కూలీలకు ఇచ్చే రూ.12వేలు ఇవ్వాలన్నారు. 1 గుంట భూమి ఉన్న వారికి రూ.250 రైతు భరోసా కింద వస్తే.. భూమి లేని వారికి రూ.12వేలు వస్తున్నాయ న్నారు. 1 గుంట భూమి ఉండటం వల్ల ఆ కూలి నష్టపోతున్నాడన్నారు. కాంగ్రెస్ సర్కార్ తప్పుకు దరఖాస్తుదారులకు సమాధానం చెప్పలేక అధికారులు సతమతం అవుతున్నారన్నారు. రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి రూ.15వేలు ఇవ్వాలన్నారు. అక్కా చెల్లెమ్మలకు కేసీఆర్ ఇచ్చే లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారని.. తులం బంగారం సంగతి ఏమైందని ప్రశ్నించారు. మహిళల కు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. వ్యవసాయ కూలీలం దరికీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని.. పేదలందరికీ రేషన్ కార్డులు, ఇం డ్లు ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీ లకి ఇళ్ల కోసం ఆరు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి ఉన్నారు.



ప్రజల గొంతుక నవతెలంగాణ

నవతెలంగాణ-జిన్నారం

ప్రజల గొంతుకగా నవతెలంగాణ దినపత్రిక తనదైన శైలిలో చైతన్య పూరితమైన వార్త కథనాలతో ముందుకు సాగుతున్నదని మాదారం మాజీ సర్పంచ్ లక్ష్మణగౌని సరితా సురేందర్‌గౌడ్, గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి వడ్డే కృష్ణ, కాజిపల్లి ఆర్కే ఫౌండేషన్ చైర్మెన్ అడ్వకేట్ దండే రమాకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదారం కలాలీ రాజు గౌడ్, ఆది ఎల్లయ్యలు, నల్తూర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ జనార్ధన్ అన్నారు. బుధవారం వేరువేరుగా నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆయా ప్రాంతాల్లో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమాజ దిక్సూచిగా ప్రతినిత్యం సమస్యలను వెలికితీస్తూ ప్రజలపక్షంగా ప్రత్యేకమైన కథనాలతో నవతెలంగాణ దినపత్రిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాదారం నాయకులు సిహెచ్ గణేష్, సుధాకర్ బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
గురువారం | 23 జనవరి 2025 | www.navatelangana.com

రోడ్డుపై స్లాబును బాగు చేయించండి



నవతెలంగాణ-శివ్వంపేట

ఆలయానికి, రైతుల పొలాలకు వెళ్ళడానికి వేసిన రోడ్డుపై ఉన్న సిమెంట్ స్లాబును అధికారులు వెంటనే బాగుచేయించాలని ఆందోళన చేపట్టిన ఘటన మండలంలోని పిల్లుట్ల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామ సమీపంలో గల శ్రీమల్లికార్జున స్వామి ఆలయానికి, పంట పొలాలకు, కాలనీ వాసులు వెళ్ళడానికి దర్గాకాడి భద్రయ్య ఇంటి నుంచి గల సీసీ రోడ్డుపై మురికి కాలువపై గతంలో వేసిన సిమెంట్ స్లాబు పూర్తిగా ధ్వంసమై పెద్ద గోతి ఏర్పడి నడవడానికి గ్రామస్తులు ఎన్నో రకులుగా ఇబ్బందులు పడుతున్నారని, స్లాబు గుంతలో పశువులు, చిన్నపిల్లలు, వృద్ధులు పడి గాయల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి సీసీ రోడ్డుపై సిమెంట్ స్లాబును కొత్తగా నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎచ్ఆర్సీ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి వెంకటేష్ యాదవ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, మాజీ ఉపసర్పంచులు దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు ఇవ్వాలి

నవతెలంగాణ-మెదక్



అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు పక్కగా అమలు చేయాలని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మెన్, ప్రస్తుత వైస్ చైర్మెన్ ఆరేళ్ల గాయత్రి మల్లికార్జున్ గౌడ్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు జరుగుతున్న నేపథ్యంలో రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు అనే అంశాలపై నేడు పట్టణంలోని 15వ వార్డు లో వార్డు సభ ,కౌన్సిలర్ ఆరేళ్ల గాయత్రీ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. కాలనీవాసులు పలువురు వివిధ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకున్నారు. వార్డులోని ప్రజలు వివిధ పథకాలకు సంబంధించిన అర్జీలు మున్సిపల్ ,రెవెన్యూ అధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా పాలన గ్రామసభలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నగరం, నస్కల్, కె వెంకటాపూర్, తిప్పనగుల్ల, గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలను ప్రత్యేక అధికారులు నిర్వహించారు. నస్కల్ గ్రామంలోని రైతు వేదికలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. గ్రామస్తులు కొందరు గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని, గ్రామసభకు అడ్డంగా కూర్చొని పూలమాలలు వేసుకొని నిరసన తెలిపారు. స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, కాంట్రాక్టర్ కిషన్ రావుతో ఫోన్లో మాట్లాడి చెప్పడం జరిగింది. ఫిబ్రవరి మొదటి వారంలో రోడ్డు పనులు చేపడతానని కాంట్రాక్టర్ చెప్పడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో రాజిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ఏఈ శరత్, వినయ్ రెడ్డి, ఎంపీఓ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

24 నుంచి మార్చి 8 వరకు మహిళల కోసం లైసెన్స్ మేళ

- ప్రతి శుక్రవారం నిర్వహిస్తాం
- ఎంవీఐ అధికారి వెంకటస్వామి
- ప్రతి శుక్రవారం మహిళా లైసెన్స్ మేళ



నవతెలంగాణ-మెదక్

రోడ్డు భద్రతా మాసోత్సవాలు, రానున్న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ప్రతి శుక్రవారం మెదక్ పట్టణంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ప్రత్యేకంగా లెర్నింగ్ లైసెన్స్ మేళా నిర్వహించనున్నాము అని రవాణా శాఖ అధికారి వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ నెల 24 వ తేదీ నుంచి మహిళా దినోత్సవ అయిన మార్చి నెల 8వ తేదీ వరకు ప్రతి శుక్రవారం ఈ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 18 ఏళ్ల నిండి వాహనాలు నడిపే యువతులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లెర్నింగ్ లైసెన్స్ తీసుకోదలచిన వారు స్లాట్ బుక్ చేసుకుని అవసరం అయిన ధృవ పాత్రలు , మెమో, ఆధార్ కార్డ్ జిరాక్స్‌తో పాటు ఒరిజినల్స్ తీసుకొని జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి తీసుకొని రావాలన్నారు.

పోలీస్ స్టేషన్ ముందు అఖిలపక్ష నాయకుల ధర్నా

- అక్రమ కేసులను కొట్టి వేయాలని డిమాండ్

నవతెలంగాణ-శివ్వంపేట



ప్రజాపాలన బ్యానర్‌పై స్థానిక ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎంపీ రఘునందన్ రావు ఫోటోలు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించిన పాపానికి ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై అక్రమంగా పోలీస్ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ బుధవారం శివ్వంపేట పోలీస్ స్టేషన్ ముందు అఖిల పక్షం నాయకులు ధర్నా నిర్వహించి, నిరసన తెలిపారు. ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్రమ కేసులను కొట్టి వేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తున్నది. ప్రజాప్రభుత్వం కాదని ఇది రాక్షస ప్రభుత్వమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ లాయక్, నాగేశ్వరరావు, దామోదర్ రెడ్డి, పిల్లి ఏసాములు, బబ్బురి వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

నవతెలంగాణ-వెల్దుర్తి



జెడ్పీహెచ్ఎస్ పాఠశాల వెల్దుర్తి విద్యార్థులు బుధవారం మండల పరిధి హస్తాల్‌పూర్‌లో గల వ్యవసాయ క్షేత్ర పర్యటన వెళ్లడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తెలిపారు. విద్యార్థుల్లో ఒత్తిడి తొలగించడంలో సహాయపడతాయి అన్నారు. విద్య సమూహార్ తనకు తోడ్పడుతాయని, వ్యవసాయ క్షేత్రాల్లో ఉన్న పని విధానాలను వరి సాగు చేసే విధానాన్ని తెలుసుకోన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి నాట్లు వేయడంలో ఆనందం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో ఉపాధ్యాయులు సూచించే విషయం సేకరణ కొత్త అనుభవాల గురించి వివరించడం వలన అపారమైన ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. వెళ్లిన ప్రాంతాల్లో వ్యక్తులతో బృంద సభ్యులతో విషయ పరిజ్ఞానం పెంచుకోవడంతో పాటు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలుతో చర్చించిన భావాలను ప్రత్యక్షంగా అనుభవించడానికి పరస్పర చర్య ద్వారా కొత్త జ్ఞానాన్ని పొందెందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

పీఆర్‌టీయుటీఎస్ డైరీల ఆవిష్కరణ

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయిపేట మండల కేంద్రంలో పీఆర్‌టీయుటీఎస్ డైరీలను బుధవా రం విద్యాధికారి లీలావతి మాసాయిపేట పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు ధర్మపురి పీఆర్‌టీయుటీఎస్ సంఘ డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ మాట్లాడారు ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అధ్యక్షులు హరిరంజన్ శర్మ, జిల్లా కార్యదర్శి రవి, మండల మహిళ కార్యదర్శి బాలమణి, ప్రతినిధులు రజిత పాల్గొన్నారు.

గ్రామసభల్లో అధికారుల నిలదీత


నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలో రెండో రోజు కొనసాగిన ప్రజాపాలన, రైతుభరోసా గ్రామసభల్లో పలు గ్రామాల్లో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. మండలంలోని గుండ్లపల్లి, కొత్తపేట, తిమ్మాపూర్, లచ్చిరెడ్డిగూడెం, బిక్యతండా, బిజిలీపూర్, శబాష్‌పల్లి, సికింద్లాపూర్, కొంతాన్ పల్లి, పెద్దగొట్టిముక్కుల, పాంబండ, టిక్యాదేవమ్మ గూడ, ఉసిరికపల్లి, సీతారాం తండాలలో బుధవారం అధికారులు గ్రామసభలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల జాబితాలను ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులు చదివి వినిపించగా జాబితాలపై గ్రామస్తులు మండిపడ్డారు. భూములు ఉండి, అర్హులు కానివారికి ఆత్మీయ భరోసాకు ఎంపిక చేశారని, బిక్యతండాలో గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు.

ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరం

నవతెలంగాణ-మనోహరాబాద్



మెరుగైన వైద్య చికిత్సల కోసం కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి నిరుపేదకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదని గౌతోజిగూడ తాజా మాజీ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి సహకారంతో మనోహరాబాద్ గ్రామానికి చెందిన మహేందర్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన బుదవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎవరైనా కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడేవారు విధిగా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్, నర్సింలు, గణేష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-శివ్వంపేట : మండలంలోని నవాబ్ పేట గ్రామంలో ఏమల్ల కిష్టమ్మ అనారోగ్యంతో ఇటీవలే మరణించాడు. ఈ విషయం పార్టీ వర్గాల ద్వారా తెలుసుకున్న జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త రూ.5 వేల గ్రామ నాయకుల ద్వారా బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో బాధితులను ఆదుకోవడమే తన ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. గ్రామస్తుల తరుపున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గ్రామ సీనియర్ నాయకులు బాలకుంద ఇంద్రేష్ అన్నారు. పాల్గొన్నారు.



రోడ్డు భద్రత ప్రజలందరి బాధ్యత

- మెదక్ జిల్లా కలెక్టర్,ఎస్పీ



నవతెలంగాణ-మెదక్

రోడ్ భద్రత అనేది ప్రజలందరి బాధ్యత అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో మెదక్ జూనియర్ కళాశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీని కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ, ఉదయకుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. రోడ్ భద్రత నియమాలు సంబంధించిప్లే కార్డులు పట్టుకుని జూనియర్ కళాశాల నుంచి రాందాస్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి,ప్రాణం చాలా విలువైనదని రోడ్ భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు...

మోటార్ సైకిల్ నడిపంచే వారు హెల్మెట్‌ను ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, చెప్పారు. ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్కూల్ లో పాఠాలు నేర్చుకునేటప్పుడే రోడ్డు భద్రత నియమాలు నేర్చుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా 20శాతం మరణాలు జిల్లాలో తగ్గాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు వార్తలు రాస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వ ఆసుపత్రులపై అసత్య వార్తలు ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా ఆస్పత్రి మొత్తం అన్ని వార్డులు పరిశీలించి సిబ్బంది, హాజరు పట్టికలు, స్టాక్ రిజిస్టర్లు , రోగులు చికిత్స పొందే వార్డులు పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందులు లేక రోగుల అవస్థలు అని కొందరు ఆ వాస్తవ వార్తలు రాయడం పట్ల స్పందించి కలెక్టర్ రాహుల్ రాజ్ ఆసుపత్రిని ఆకస్మిక పరిశీలన చేయగా ఇది కేవలం అసత్య కథనం అని వాస్తవాలు లేవని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని ఎటువంటి లోటు పాట్లు లేవని రోగులు తమంతట తాము చెప్పడం చూస్తే ఆసుపత్రి సిబ్బంది చాలా బాగా పనిచేస్తున్నారని అర్థమవుతుందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు సిబ్బంది విధి నిర్వహణపై నిఘానేత్రాల ద్వారా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్లను ఈ సందర్భంగా అభినందించారు. డాక్టర్ల మనోధైర్యం దెబ్బతిని విధంగా అసత్య ప్రచారాలు చేస్తే ఇకపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంట్ పావని సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు..

రామాయంపేట చైర్మెన్‌గా సంతృప్తి లేదు

- పట్టణ అభివృద్ధిలో విఫలమయ్యాను
- ప్రతిపక్షంలో ఉన్న అభివృద్ధికి సహకరిస్తాం..
- రామాయంపేట మున్సిపాలిటీ చైర్మెన్ పల్లె జితేందర్ గౌడ్

నవతెలంగాణ-రామాయంపేట



రామాయంపేటను అభివృద్ధి చేస్తానని నమ్మి నన్ను చైర్మెన్‌గా ప్రజలు ఎన్నుకున్నారని, కానీ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో విఫలం అయ్యానని, చైర్మెన్‌గా తనకు సంతృప్తిగా లేదని రామయంపేట మున్సిపల్ చైర్మెన్ జితేందర్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ చివరి సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను చైర్మెన్ అయ్యాక మొదటి రెండు ఏండ్లు కరోనా విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి సరిపోయిందని, ఆ తర్వాత పట్టణంలో కొంతవరకు అభివృద్ధి పనులు చేపట్టిన, సకాలంలో బిల్లులు రానందున అభివృద్ధి పనులు చేపట్టడంలో ముందుకు సాగలేకపో యామని విచారం వ్యక్తం చేశాడు. మల్లెచెరువు మినీ ట్యాంక్ బండ్ కోసం రూ.కోటి 20 లక్షలతో టెండర్ అయిందని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం రూ.ఐదు కోట్లలకు గాను, రూ.రెండున్నర కోట్లు టెండర్ అవగా, చేసిన పనులకు ఒక్క రూపాయి బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన మున్సిపల్ భవనం, బస్టాండ్ నుంచి బీసీ కాలనీ వరకు, మెదక్ రోడ్డు నుంచి పట్టణ మెయిన్ రోడ్డు మీదుగా ఇందిరమ్మ విగ్రహం వరకు, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కేసీఆర్ కాలనీ వరకు, మల్లన్న కమాన్ నుంచి మల్లన్న గుడి వద్దకు సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణానికి, ఇలా కోట్లాది రూపాయల టెండర్లు అయినా, బిల్లులు రాక పనులు ప్రారంభం కాలేదన్నారు.

-ఎమ్మెల్యే, ఎంపీలు నిలువ నిధులతో పట్టణాన్ని అభివృద్ధి చేయాలి

నేటికీ రామయంపేట మున్సిపాలిటీలో నిధులు నిలువ ఉన్నాయని, తమ పదవీకాలం ముగిసిపోయిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు కలిసి పట్టణాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఎస్‌టీఓ,15 ఫైనాన్స్ నిధులు, జనరల్ ఫండ్ సుమారుగా మూడున్నర కోట్ల రూపాయలు నిల్వ ఉన్నాయని తెలిపారు. పార్టీలకతీతంగా పట్టణ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఇంతకాలం తమకు సహకరించిన పట్టణ ప్రజలకు, పాలకవర్గానికి, మున్సిపాలిటీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు గజవాడ నాగరాజు, బొర్ర అనిల్ కుమార్, కోఆప్షన్ సభ్యులు ఎస్ కే అహ్మద్, నాయకులు చింతల యాదగిరిలు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన పోతులబోగూడ నాయకులు

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని పోతులబోగూడ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పీఎసీఎస్ చైర్మెన్ చింతల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఉపసర్పంచ్ బోనాకుల శరభయ్య నేతృత్వంలో బీఆర్ఎస్ నుంచి విశ్వనాథం, కుమ్మరి నర్సిములు, బిక్షపతి, పందుల సత్యనారాయణ, వెంకటేష్, సత్యనారాయణ గౌడ్, కొల్చేల్మె వెంకటేశంతో పాటు మరికొంత మంది నాయకులు కాంగ్రెస్‌లో చేరగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, త్వరలో మరికొంత మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మెన్ మాధవరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభలో పాల్గొన్న ఆర్డీఓ రమాదేవి

నవతెలంగాణ-మెదక్



ప్రజా పాలన వార్డు సభలో భాగంగా బుధవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో జరిగినటువంటి సభలో ఆర్డిఓ రమాదేవి, మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, కౌన్సిలర్ మేడి కళ్యాణి, మధుసూదన్ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, ఇతర నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అర్జీలు సమర్పించారు

గ్రామ సభలో ఆందోళన



నవతెలంగాణ-నార్సింగి

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కు అర్హుల జాబితాలను రెండవ రోజు గ్రామాల వారీగా గ్రామ సభలు నిర్వహించి గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామస్థులకు వెల్లడించారు. గ్రామ సభలను ఇందిరమ్మ కమిటీ, స్థానిక ప్రజల సమక్షంలో నిర్వహిస్తున్నామని స్థానిక ఎంపిడిఓ ఆనంద్ అన్నారు. బుధవారం నిర్వహించిన గ్రామ సభ వివరాలను స్థానిక ఎంపిడిఓ మీడియా కు వెల్లడించారు. మండల కేంద్రమైన నార్సింగి పట్టణ కేంద్రంలో జరిగిన గ్రామ సభ వివరాలను తెలుపుతూ అర్హుల జాబితా ను ప్రకటించామన్నారు. రైతు భరోసా కోసం 5580, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 359, కొత్త రేషన్ కార్డులు 538, ఇందిరమ్మ ఇండ్ల కొరకు 905 అర్హుల జాబితాను ప్రకటించామని వివరించారు. నర్సంపల్లి లో రైతు భరోసా 575, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 78, కొత్త రేషన్ కార్డులు 114, ఇందిరమ్మ ఇండ్ల కోసం 242, శేరిపల్లిలో రైతు భరోసా 2046, ఆత్మీయ భరోసా 24, కొత్త రేషన్ కార్డులు 157, ఇండ్లు 284 మంది, వల్లూరు లో రైతు భరోసా 1489, ఆత్మీయ భరోసా 51, రేషన్ కార్డు 51, ఇంద్రమ్మ ఇళ్ల 139, జాబితా ను గ్రామ ప్రజలకు తెలియజేశామన్నారు. మండల వ్యాప్తంగా బుదవారం జరిపిన గ్రామ సభలలో మండల వ్యాప్తంగా కొత్తగా ఆత్మీయ భరోసా కోసం 24, రేషన్ కార్డుల కోసం 227, ఇండ్ల కోసం 99 దరఖాస్తులు వచ్చాయని, రైతు భరోసా కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదని తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో అర్హులుగా పేర్లు రాని వారు అధికారుల తీరుపై ఆందోళన చేశారు. అర్హులైన వారి పేర్లు లిస్ట్ లో లేవని అధికారులను అడిగితే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారని,ఈ సభలు పెడుతూ టైం పాస్ చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వారిని స్థానిక ఎస్సై అహ్మద్ మొయినుద్దీన్, అధికారులూ ఇది నిరంతర ప్రక్రియ అని, పేర్లు రాని వారు అధైర్య పడవద్దని, మళ్ళీ దరఖాస్తులు చేసుకోవచ్చని నచ్చచెప్పి శాంతింప జేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-నర్సాపూర్

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం రెండో రోజు నర్సాపూర్ మున్సిపాలిటీలో ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100శాతం రేషన్ కార్డులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామన్నారు .పక్కా ఇండ్ల లేని వారికి క్యాటగిరి 1 కేటగిరి 2 గా విభజించి అర్హతను బట్టి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేసామన్నారు. మొదటి రోజు నిర్వహించిన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల భాగస్వాములైన యంత్రాంగాన్ని, పాల్గొన్న ప్రజలను అభినందించారు. మిగిలిన మూడు రోజులు ఇదే స్పూర్తితో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ముందస్తు రూపొందించిన గ్రామ సభల షెడ్యూల్ ప్రకారం పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామసభలు ప్రారంభానికి సందేశం చదివి వినిపించాలని ఆదేశించారు. గ్రామసభల్లో అర్హులైన వారి నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ద్వారా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభలకు ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఆహ్వానించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మెన్ నయీముద్దీన్, సంబంధిత ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముందయితే అన్నం పెట్టండి.. తర్వాతనే ఇండ్లు

- పాంబండ గ్రామసభలో గ్రామస్తుల లొల్లి

నవతెలంగాణ-శివ్వంపేట



గత పదేండ్లు ఓపిక పట్టాం ఇప్పుడు కూడ మాకు ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేయకపోవడం దారుణమని గ్రామస్తులు అధికారులను నిలదీసిన ఘటన మండలంలోని పాంబండ గ్రామంలో బుధవారం జరిగినది. గ్రామ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ జరుగుతుండగా అందులో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసాపై లిస్టు చదువుతుండగా అందుకు గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. ముందు అన్నం పెట్టె రేషన్ కార్డులు ఇవ్వండి. తర్వాతే ఇండ్లు ఇద్దురుగాని అని మండిపడ్డారు. గ్రామంలో గతంలో నిర్వహించిన ప్రజాపాలన సభలలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 298 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో 162 మంది జాబితా రావడమేంటని, 62 కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా 8 పేర్లు వచ్చాయని, భూమి లేని కూలీలకు కాకుండా భూములున్న వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో పేర్లు రావడమెంటని అధికారులను నీలదీయ డంతో గొడవ మొదలైంది. అందుకు నాయకులు, గ్రామ స్తులు కూడ తొడవ్వడంతో గొడవ పెద్దదైంది. విషయం తెలుసుకున్న మండల తహసీల్దార్ కమలాద్రి, ఎస్ఐ మధుకర్ రెడ్డి హుటాహుటిన గ్రామానికి చేరుకుని గ్రామ స్తులకు నచ్చజెప్పారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియని గ్రామసభలో అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలని సూచించి, గ్రామస్తులకు నచ్చజెప్పారు.

కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించాలి

- పదవ తరగతి విద్యార్థులకు వర్షిక పరీక్షలపై అవగాహన
- అసిస్టెంట్ ప్రొఫెసర్ నాయిని ఉదయ్‌రంజన్‌గౌడ్



నవతెలంగాణ-మనోహరాబాద్

పదవ తరగతిలో విద్యార్థులు ఈ రెండు నెలల ఉదయం సాయంత్రం శ్రద్ధతో కష్టపడి చదివి వంద శాతం మార్కులు సాధించి మంచి ఫలితాలను సాధించాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ నాయిని ఉదయయ్ రంజన్‌గౌడ్ విద్యార్థులకు సూచించారు. అలాగే పదవ తరగతిలో పది జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థికి రూ.5వేల బహుమానాన్ని తాను స్వంతంగా అందించనున్నట్టు ఆయన ప్రకటించారు. బుధవారం కూచారం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి భోదన ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఎంతో మంది మంచి ఉద్యోగాలు చేస్తున్నారని అందుకు తానే ఒక ఉదాహరణ అని తెలిపారు. పది జీపీఏ సాధించిన విద్యార్థికి మంచి కాలేజీల్లో అడ్మిషన్ ఇప్పిస్తానని తెలిపారు. పదవ కిరణ్‌కుమార్ యాదవ్ విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించేందకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు సవిత, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు యావపురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా గ్రామ సభలు

- కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదాలతో దద్దరిల్లిన సభలు
- గ్రామ సభలపై ప్రజల నిరసన
- అనర్హులకే సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలో బుదవారం ఎనమిది గ్రామాలైన మనోహరాబాద్, కూచారం, రంగాయిపల్లి, గౌతోజిగూడ, పోతారం, రామయిపల్లి, కాళ్ళాకల్ గ్రామాలలో అధికారులు గ్రామ సభలను నిర్వహించారు. ప్రతి గ్రామ సభలలో ప్రజలు నిరసనలు తెలిపారు. కూచారం గ్రామ సభలో తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం అధికారులు గ్రామంలో గుర్తించిన లబ్ధిదారుల పేర్లను చదివి వినిపిస్తుండడంతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి నరేష్ ముదిరాజ్ లేచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పరిస్థితి ఏంటని పేర్కొనారు. గ్రామంలో అనర్హులకే, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు, రైతు బందులాంటి పథకాలు వస్తున్నాయని పేర్కొన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసి పొట్టొల్ల లతావెంకట్‌గౌడ్ లేచి నిజమైన అర్హులైన రైతులకు రైతు బందును నిలిపేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారని అందుకే ఈ గ్రామ సభలను ఏర్పాటు చేశారంటూ పేర్కొన్నారు. దాంతో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ర్యాకల కృష్ణాగౌడ్, పొట్టొల్ల వెంకట్‌గౌడ్, యాదగిరిగౌడ్, అజయ్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వంగాల రమేష్‌గౌడ్, లక్ష్మినర్సింలుగౌడ్, సంతోస్‌పంతులు, ఉదయ్‌రంజన్‌గౌడ్‌లతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని వారం రోజుల్లో ప్రారంభిస్తా..

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్పర్ సుహాసిని రెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల కేంద్రంలో శాఖ గ్రంథాలయ కొత్త భవనాన్ని బుధవారం గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్పర్సన్ సువాసి రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ త్వరలోనే గ్రంథాలయాన్ని ప్రారంభోత్సవం చేస్తానని అన్నారు. వెల్దుర్తి గ్రంథాల శాఖ భవనంలో రూ.52వేల విలువగల ఫర్నిచర్ కొత్తగా కొనుగోలు చేసి ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామపంచాయతీ భవనంలో ప్రస్తుతం గ్రంథాలయం కొనసాగుతుందన్నారు. అక్కడి ఫర్నిచర్ మొత్తాన్ని నూతన గ్రంథాలయానికి తరలించి వారం రోజుల్లోగా విద్యార్థులకు అవసరమైన పోటీ పరీక్షల నిమిత్తం మరికొన్ని పుస్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయంలో సమకూర్తం అన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ మాజీ సర్పంచ్ శాఖ గౌడ్ మండల విద్యాధికారి యాదగిరి, ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, గ్రంథాలయ శాఖ జిల్లా కార్యదర్శిలు వంశీకృష్ణ నరసాపూర్, వెల్దుర్తి, సోంపేట, కొల్చారం, శాఖ గ్రంథాలయాల లైబ్రెరియన్స్ యాదగిరి, స్వామి, అర్చన, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం తరపున న్యూ ఢిల్లీలో ఉపాధ్యాయుడి ప్రజెంటేషన్

నవతెలంగాణ-నార్సింగి



ఆజాదీ కా అమృత్ మహెూత్సవలో భాగంగా సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 28 వరకు జరుగుతున్న "ఓరియంటేషన్ కోర్స్ ఇన్ లైన్ విత్ ఎన్.ఈ.పీ 2020" శిక్షణా కార్యక్రమానికి దేశం నుంచి మొత్తం మీద 116 ఉపాద్యాయులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నుంచి 10 మందికి ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించగా అందులో మండల పరిధిలోని శేరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు తౌడబోయిన తిరుపతి పాల్గొంటున్నారు. బుధవారం శిక్షణా కార్యక్రమంలో తిరుపతి ప్రెజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, కళలు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, తెలంగాణ పండుగలు గురించి వివరిస్తూ ప్రెజెంటేషన్ చేసారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలుపై ప్రదర్శన చేయడం పట్ల గర్వంగా భావిస్తున్నానని తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా తిరుపతికి మండల పరిధి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

న్యూ పంజాబీ ధాబాలో.. ఎగ్ ఫ్రైలో గుట్కా కవర్



- ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు ఎక్కడ

నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాదు నుంచి జగిత్యాల వెళ్తున్న తాము ఆకలి కావడంతో సిద్దిపేట శివారులోని న్యూ పంజాబీ దాబాలో చపాతీలు ఎగ్ ఫ్రై చెప్పగా, ఎగ్ ఫ్రై లో ఓ గుట్కాకు సంబంధించిన కవర్ రావడంతో ఒకసారిగా షాక్‌కు గురయ్యామని బాధితులు జీవన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్ బుర్జిలో గుట్కాకు సంబంధించిన కవర్ రావడంతో అక్కడే కౌంటర్‌పై ఉన్న వ్యక్తికి చూపించగా పట్టించుకోలేదని, తర్వాత కొంతసేపటికి తప్పయింది క్షమించాలని, అనుకోకుండా జరిగిందని వేడుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తున్నట్లు దాఖలాలు లేవని, వారు తనిఖీలు చేస్తే తినే ఆహార పదార్థాల్లో గుట్కా కవర్లు ఎలా దర్శనమిస్తాయన్నారు. ఇలాంటి సంఘటనలు సిద్దిపేటలో కోకొల్లలుగా జరుగుతున్న, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తున్నట్లు కనిపించడం లేదు. ఇదే అదునుగా కొంతమంది హెూటల్ యజమానులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెండింగ్ డీఏలు, పీఆర్సీలను వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-కొండపాక



ఉపాధ్యాయుల పెండింగ్‌లను పీఆర్సీలను వెంటనే ఇవ్వాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రబాను కోరారు. కొండపాక మండలం మర్పడగ ఉన్నత పాఠశాలలో డీటీఎఫ్ రూపొందించిన క్యాలెండర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బైరయ్య, డిటిఎఫ్ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు ఇంద్రసేనారెడ్డి ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవన సవరించి ఉపాధ్యాయులు అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వృత్తి నిబద్ధతతో పాటు సామాజిక సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్లేపల్లి శ్రీనివాస్, అంజయ్య, రంగారావు, బాలయ్య, కనకయ్య గీత, మమత తదితరులు పాల్గొన్నారు.

ఇందూర్ కాలేజీలో ప్రీమియర్ లీగ్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



ఇందూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో ఇందూర్ ప్రీమియర్ లీగ్ ఇంటర్ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచులు వచ్చేనెల 1, 2 రోజుల్లో నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపల్ బి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఇందులో భాగంగా ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. విజేతలుగా గెలిచిన వారికి రూ.5వేలు బహుమతి, రన్నరప్‌గా ఉన్నవారికి రూ.2500 , సిరీస్ కు రూ.వెయ్యి రివార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వీఆర్వో రఘు ఫిజికల్ డైరెక్టర్ సంతోష్, సల్మాన్ పాల్గొన్నారు.

క్యాట్ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య ప్రతిభ

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



సిద్దిపేట పట్టణంలోని రంగదాంపల్లి శ్రీ చైతన్య పాఠశాలలోని 6 గురు విద్యార్థులు ఒలంపియాడ్ క్యాట్‌లో సత్తా చాటారు, ప్రతిభ కనబరచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కె రాజశేఖర్ అభినందిస్తూ వారికి గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్, క్యాష్ ప్రైస్ రూ.వేయ్యి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీవిద్య శ్రీధర్ గారు, ఏజీఎం మధుసూదన్ రెడ్డి, కోఆర్డినేటర్ రాంబాబు, ఎస్ బ్యాచ్ ఇంచార్జ్ హనుమాన్, పాఠశాల ఒలంపియాడ్ ఇన్చార్జి బలరాం,శ్రీధర్ గార్లు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా పేదలకు న్యాయం జరగాలి

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభల ద్వారా పేదలకు అందవలసిన సంక్షేమ పథకాలు అంది న్యాయం జలగాలని బీజేపీ గజ్వేల్ మండల ఉపాధ్యక్షులు బారు అరవిందు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవద్దని దరఖాస్తు పెట్టుకున్న పేదలకు ఇచ్చిన హామీల ప్రకారం అమలు చేయాలన్నారు.

సామాజిక మాధ్యమాల్లో జాగ్రత్తలు తప్పనిసరి

-విద్యార్థుల అవగాహన సదస్సులో ఏఎస్ఐ శంకర్ రావు


నవతెలంగాణ-బెజ్జంకి



ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల ప్రయోజనాలతో పాటు నిష్ప్రయోజనాలున్నాయని సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఏఎస్ఐ శంకర్ రావు విద్యార్థులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని గీతా పాఠశాల విద్యార్థులకు షీ-టీం ఆధ్వర్యంలో మొబైల్ ఫోన్, సామాజిక మాధ్యమాల వినియోగం, మత్తుపదార్థాల వల్ల సంభవించే అనర్థాలు, రోడ్డు భద్రత నియమాలు, మైనర్ డ్రైవింగ్, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ-టీం బృందం, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానం గొప్పది


నవతెలంగాణ-గజ్వేల్



నేత్రదానం గొప్పదని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సభ్యులు నంగునూరు సత్యనారాయణ అన్నారు. గజ్వేల్ పట్టణంలో బుధవారం మృతి చెందిన కొమురవెల్లి సాంబయ్యకు చెందిన నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. సాంబయ్య నేత్రాల ద్వారా పలువురికి వెలుగునిస్తున్నదన్నారు. కుటుంబ సభ్యుల నిర్ణయం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిల్ సభ్యులు గుంటుక శిరీష రాజు, ఆర్యవైశ్య ఫెడరేషన్ నాయకులు నేతి చిన్న సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రాచకొండ ఆంజనేయులుకు కరాటేలో డిప్లమా

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన రాచకొండ ఆంజనేయులు అంతర్జాతీయ డిప్లమాను ఆదివారం హైదరాబాద్ లో అందుకున్నారు. జపాన్ కరాటేలో గత 25 ఏండ్లుగా ఎంతో మంది విద్యార్థినీ ,విద్యార్థులకు కరాటేను పరిచయం చేసి, దాదాపు 40 మంది బ్లాక్ బెల్టర్లను తయారు చేసిన రాచకొండ ఆంజనేయులు హైదరాబాద్ లో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇంటర్నేషనల్ ట్రైనింగ్ క్యాంపులో డిప్లమాను అందుకున్నారు. సిద్దిపేట జిల్లా నుండి రాచకొండ ఆంజనేయులు, రామిని భాగ్య రాజు ఇంటర్నేషనల్ డిప్లమా,మెమొంటోను హిరయామాశిహాన్ ,హిరోసి సెన్సయ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇమురశిహాన్, తనియమ శిహాన్ , ఇండియా చీఫ్ ఆనందరత్నశిహాన్,జపాన్ కరాటే అసోసియేషన్ తెలంగాణ ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ ,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ దయానంద్ కుమార్, కరాటే విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణోత్సవంలో పాల్గొన్న హరీశ్ రావు


నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని సుభాష్ రోడ్డులో గల హనుమాన్ దేవాలయంలో జరిగిన శ్రీ సీతా రామ చంద్ర స్వామి కళ్యాణోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అయోధ్యలో శ్రీ బాలరాముని ప్రతిష్ఠ జరిగిన రోజు మన సిద్దిపేటలో శ్రీరాముని కళ్యాణం జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ దీప్తి నాగరాజు, నిర్వాహకులు పాల్గొన్నారు.

అడ్డుకోవడం తప్పా అభివృద్ధి చేత కాదు

నవతెలంగాణ-గజ్వేల్



ప్రతిపక్షాలకు అడ్డుకోవడం తప్ప అభివృద్ధి చేతకాదని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గాడి పల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా పేదలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుండగా స్థానికంగా ప్రతిపక్ష పార్టీల నాయకులు అడ్డుకుంటూ పేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులో దరఖాస్తులు చేసుకున్న అందరికీ రేషన్ కార్డు, స్థలమున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను, రైతు భరోసాను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

తాళాలు పగులగొట్టి చోరీ..

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో పెద్ద పైడి శ్రీనివాస్ రెడ్డి తండ్రి తిరుమలరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో మంగళవారం రాత్రి దొంగలు పడి పదివేల రూపాయల నగదు 40 తులాల వెండి దొంగలించారని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఫిర్యాదారుడు పెద్దపైడి శ్రీనివాస్ రెడ్డి తండ్రి తిరుమలరెడ్డి అని వ్యక్తి పిఎస్కి వచ్చి గత సోమవారం తన పిల్లల పరీక్ష నిమిత్తం హైదరాబాద్ వెళుతూ ఇంటికి తాళం వేసి వెళ్ళగా బుధవారం ఉదయం 6:00 ప్రాంతంలో తన ఇంటికి వచ్చి చూడగా ఎవరో గుర్తు లేని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో వాళ్ళ బీరువాల నుంచి పదివేల నగదు నలభై తులాల వెండి దొంగిలించినారని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

జిల్లా వ్యాప్తంగా రెండో రోజు గ్రామసభలు..

పలు చోట్ల రసాభాస





















నవతెలంగాణ-సిద్దిపేట

ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నమన్నారు. ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. పట్టణం గాడిచర్లపల్లి 15వ వార్డ్‌లో నిర్వహించిన వార్డ్ సభలో (గ్రామ సభలో) హరీశ్ రావు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకుంటూ, ప్రజల ఆవేదనను విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి. ఇప్పుడు మళ్లీ గ్రామసభల్లో అప్లికేషన్ పెట్టుకున్నాం అని ప్రజలు అంటున్నారని, ఇన్నిసార్లు దరఖాస్తులు ఎందుకని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు విని రూ.68 వేలు అప్పు తెచ్చి కడితే ఇప్పటివరకు రూ.2 లక్షల రుణమాఫీ కాలేదని గ్రామసభలో దరఖాస్తు పెట్టుకున్నాడని తెలిపారు. పోలీస్ పహారాల మధ్య, నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహించి మాట్లాడితే అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి రైతులంటే ప్రేమ లేదు, వారిపై చిత్తశుద్ధి లేదని అన్నారు. సోమవారం రాష్ట్రంలో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకుంటుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని అన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు కట్టుకోవడానికి వెంటనే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న దగ్గర ప్రోటోకాల్ పాటించడం లేదని అన్నారు. కాంగ్రెస్ నాయకుల తప్పులకు అధికారులు బలవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, వార్డు కౌన్సిలర్ సులోచన, పాల్గొన్నారు.

18వ వార్డులో.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని 18వ వార్డు కౌన్సిలర్ అడ్డగట్ల కావేరి అంజి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్డగట్ల శేఖర్ ప్రజలకు సూచించారు. బుధవారం 18వ వార్డులో జరిగిన వార్డు సభలో పథకాలు మంజూరైన లబ్ధిదారుల లిస్టును చదివి వినిపించారు. అనంతరం కొత్త దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డితో కలిసి వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరికైనా రాకుంటే అర్హులైన వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది ప్రసాద్, పాల్గొన్నారు.

బెజ్జంకి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసాకు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తలారివాని పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు ఎంపికైన అర్హుల జాభితాను గ్రామ సభలో అధికారులు వెల్లడించారు. తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేకాధికారి నాగారాణి, ఏఈఓ భరత్, పాల్గొన్నారు.

రసాభాసగా గ్రామ సభలు.. మండల పరిధిలోని గూడెం, చీలాపూర్, వడ్లూర్, తలారివాని పల్లి, గాగీల్లపూర్, నర్సింహుల పల్లి, బెజ్జంకి క్రాసింగ్, రాంసాగర్ గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల జాబితాలో తమ పేర్లు రాలేవని గూడెం,చీలాపూర్ గ్రామ సభలు రసాభాసగా సాగాయి. అయా గ్రామాల గ్రామస్తులు అధికారులతో వాగ్వాదం చేశారు.చీలాపూర్‌లో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యుల వివరాలు వెల్లడించకుండా అర్హుల జాబితాను ప్రకటించడం సరైందికాదని.ఇంటింటి సర్వేలో దరఖాస్తులు చేసుకున్న ప్రజలందరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు.

కొండపాక : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ నంద్యాల చూస్తామని తహసీల్దార్ దిలీప్ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో భాగంగా మండలంలోని దుద్దెడ మర్పడగ, కొండపాక గ్రామాల్లో బుధవారం గ్రామసభలు జరిగాయి. దుద్దడలో జరిగిన గ్రామసభలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ సభల్లో వివిధ సంక్షేమ పథకాలకు ఎంపిక చేసిన పేర్లను చదివి వినిపించారు.

గజ్వేల్: సంక్షేమ ఫలాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో గ్రామసభలో పాల్గొని ఆయన సందర్భంగా పలువురు నిరుపేదల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో పేదలకు సంక్షేమ పథకాలు అందెందుకు గ్రామ సభల ద్వారా ప్రజలకు కావలసిన మౌలిక సౌకర్యాలు, ఆహార భద్రత కార్డు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు తీసుకోవడం కాకుండా మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, పాల్గొన్నారు.

ఏడో వార్డులో.. ప్రజా పాలనతో కాంగ్రెస్ ప్రజలకు మరింత మమేక మవుతుందని, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నక్క రేగొండ, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో పేదలకు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ నాగరాజు, సత్యనారాయణ, బాలమల్లు, నర్సింలు పాల్గొన్నారు.

6 నుండి 10 వార్డుల్లో.. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని బుధవారం 6 నుండి 10 వార్డులలో నిర్వహించిన గ్రామ సభలు నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. గ్రామసభల ద్వారా 1293 స్వీకరించగా వాటికి సంబంధించి వివరాలను 2386 ప్రచురించినట్లు ఆయన చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో గ్రామసభలు ప్రశాంతంగా జరుగుతున్నా యని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జకీర్, సభ్యులు రజిత, శ్రీనివాస్, పాల్గొన్నారు.

నంగునూరు :నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో బుధవారం గ్రామ సభలో అధికారులను నిలదీశారు. గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు ,రైతు భరోసా అనర్హులుకు వచ్చాయంటూ నిలదీశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని తిరిగి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామసభలకు పోలీస్ పహారా ఎందుకని ప్రశ్నించారు. తహసీల్దార్ జి.సరిత, ఎంపీడీఓ లక్ష్మప్ప, మండల వ్యవసాయ అధికారి గీత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం, ఏఈఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనపూర్ గ్రామంలో.. అర్హులైన వారందరికీ ఎంపిక చేయడం జరుగుతుం దని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవకీ దేవి తెలిపారు. బుధవారం నంగునూరు మండలం ఘనపూర్ గ్రామంలో ఎంపీడీవో లక్ష్మప్ప, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జయ సూర్య, అధికారులు ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు. ప్రజా పాలన గ్రామ సభ ఉద్దేశాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి అధికారులు చదివి వినిపించారు. అనర్హుల పేర్లు జాబితాలో ఉన్నాయంటూ గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అధికారులు సరిగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయలేదని అధికారుల మీద చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్లు కొరెడ్ల వెంకటరెడ్డి, బొజ్జ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ పేట గ్రామంలో.. నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో బుధవారం గ్రామస్తులు గ్రామ సభను బహిష్కరించారు. గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అర్హుల జాబితా ప్రకటించారు. చాలామంది పేర్లు లేకపోవడంతో సభ రసాభాసగా మారింది. జాబితాలో అర్హులైన పేర్లు లేకపోవడంతో గతంలో సర్వేల పేరుతో కాలయాపన చేశారంటూ గ్రామంలోని ప్రజలు అధికారులపై ఆగ్రహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని ఇన్చార్జి అధికారి సత్యనారాయణ తెలిపారు. వీటి పై అభ్యంతరాల స్వీకరణ రెండు రోజులపాటు నిర్వహించేందుకు కౌంటర్లను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ గ్రామ సభను గ్రామస్తులు బహిష్కరిస్తున్నామంటూ అధికారికి లేఖను అందజేశారు.

సిద్దిపేటఅర్బన్: 4 పథకాలపై రెండో రోజు బుధవారం సిద్దిపేట అర్బన్ మండలంలో పొన్నాల, మిట్టపల్లి ,బూరుగుపల్లి కిష్ట సాగర్ గ్రామాలలో గ్రామసభలను నిర్వహించారు. సభలో ప్రారంభం కాగానే ప్రతి పథకంలో అర్హుల లిస్టును అధికారులు చదువుతున్న సందర్భంలో ప్రతి లిస్టులో అనర్హులు ఉన్నారంటూ వారి జాబితాన్ని తొలగించాలంటూ పొన్నాల మిట్టపల్లి గ్రామాలలో ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పొన్నాలలో అడిషనల్ కలెక్టర్ గ్రామసభలో పాల్గొని పథకాలది నిరంతర ప్రక్రియ అని కచ్చితంగా అనర్హుల జాబితాను మీరు ఇస్తే లిస్టు నుండి తొలగిస్తామని తెలిపారు. మిట్టపల్లి గ్రామంలో పథకాల లో వచ్చిన అర్హుల లిస్టును అధికారులు చదువుతుండగా గ్రామస్తులు ఒక్కసారిగా అధికారుల వైపు దూసుకెళ్లారు. దీంతో ఇంకా కొద్దిసేపు గ్రామసభ ఉంది అనగానే అర్ధంతరంగా సభను ముగించేశారు. కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ మహిళా నాయకురాలు కవిత, పీఏసీఎస్ చైర్మెన్ చింతల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ మండలం బయ్యారంలో గ్రామసభ రసభాసగా మారింది. బుధవారం గ్రామంలో అధికారులు గ్రామసభ నిర్వహించారు. అధికారులు లబ్ధిదారుల పేర్లు చదువుతున్న తరుణంలో ఒక్కసారిగా గందరగోళం చెలరేగింది. నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందడం లేదంటూ, తమకు న్యాయం చేయాలంటూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. కరిపై ఒకరు మాటల యుద్ధం చేసుకోవడంతో ఎంపీడీవో ప్రవీణ్ గజ్వేల్ సిఐ సైదా కు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. వెంటనే గందరగోళాన్ని అదుపు చేసేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి సభ నిర్వహించారు.

మర్కుక్: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడానికే గ్రామ సభలు ప్రభుత్వం నిర్వహిస్తుందని కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యాక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి, దామరకుంట కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్‌లు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని చేబర్తి, దామరకుంట, కర్కపట్ల గ్రామాలలోసంక్షేమ పథకాల నిరంతర ప్రక్రియల్లో ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనకు గురి కావద్దు అని ఆయన ప్రజలకు తెలిపారు. జిల్లాలో ముమ్మరంగా గ్రామసభలు నిర్వహణ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను స్వయంగా జాభితాపై అభ్యంతరాలు న్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామసభ ప్రారం భానికి ముందు ప్రభుత్వ సందేశాన్ని ఎంపిడిఓ చదివి విని పించారు. ఈ క్రమంలో తహసీల్దారు ఆరిఫా, ఆర్ఐలు యాదగిరి, శ్రీధర్, సంబంధిత ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ,తదితరులున్నారు.

గణేష్ పల్లి గ్రామంలో.. పథకాలల్లో అక్రమాలు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామసభల్లో అర్హులను గుర్తించాలని ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి అన్నారు. మండలంలోని గణేష్ పల్లి గ్రామంలో బుధవారం డిప్యూటీ తహసీల్దారు భాగ్యరేఖ అధ్యక్షతన గ్రామ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల కోసం గ్రామంలో వచ్చిన దరఖాస్తులు నమోదు చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలా ధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యాక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్,మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి , కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులున్నారు.

అక్కన్నపేట :మండలంలో అన్ని గ్రామాల్లో గ్రామసభలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అక్కన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని కట్కూరు, చాపగానితండా, జనాగం, మోతుకులపల్లి, గుబ్బడి, పెద్ద తండా, కపూర్ నాయక్ తండా, ధర్మారం, గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాలకు హాజరై మాట్లాడుతూ ప్రజా పాలనలో వచ్చే దరఖాస్తుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగవని, అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అనంతరెడ్డి, ఎంపీడీవో జయరాం, ఏవో తస్లీమా సుల్తానా, ఎంపీఓ మోహన్ నాయక్, ఆర్ఐ యాదగిరి, తదితరులు, పాల్గొన్నారు.

రాయపోల్: ప్రజా పాలనలో ప్రభుత్వం చేపట్టబోయే పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, ఎంపీడీవో బాలయ్య, తహసీల్దార్ దివ్య, ఏవో నరేష్, ఎంపీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం తిమ్మక్ పల్లి, అంకిరెడ్డిపల్లి, లింగారెడ్డిపల్లి, రాయపోల్, గొల్లపల్లి, రామారం, బేగంపేట గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకిరెడ్డిపల్లి, తిమ్మక్ పల్లి, రాయపోల్ మండల కేంద్రం గ్రామసభలలో అధికారులు ప్రకటించిన జాబితాలో నిజమైన అర్హుల పేర్లు రాలేదని అనర్హుల పేర్లు జాబితాలో రావడం పట్ల ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో కుటుంబ సభ్యుల పేర్లు మీద భూమి ఉన్నప్పటికీ మహిళల పేర్లు జాబితాలో రావడం పట్ల గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం జాబితా పై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రఘుపతి, ఆర్ఐ భాను ప్రకాష్, ఏఈఓ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తొగుట: ప్రజాపాలనలో పేదలకు న్యాయం జరగలేదని మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు ఆరోపించారు. బుధవారం మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో గ్రామ సభలో మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు మాట్లాడుతూ గత 6 గ్యారెంటీలపై ఎవరిని అడగాలో తెలియక ఇన్నాళ్లు వేచి చూసిన జనం గ్రామ సభల్లో తమ ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. రేషన్ కార్డు లు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన గ్రామసభ ల సాక్షిగా అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఓట్లప్పుడు చెప్పినదానికి, ఇప్పుడు చేస్తు న్నదానికి పొంతన లేదని అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. మార్పు అంటే ఇదేనా అని దెప్పిపొడిచారు.

వెంకట్రావుపేట గ్రామంలో.. 10 ఏండ్ల నుండి లేవని గొంతులు ఇప్పుడు లేవడం సిగ్గు చేటు ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు ప్రవీణ్ మండిపడ్డారు. బుధవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. అక్కడ జరిగిన విధానం పై మాట్లాడు తూ ప్రజాపాలన చేస్తున్న పనులు చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. . సర్వేలో అవకతవకలకు అధికారాల దృష్టికి తీసుకెళ్లి బాధ్యత కాంగ్రెస్ ప్రతి కార్యకర్త తీసుకుంటారని తెలిపారు.

ఆర్టిజన్లను కన్వర్షన్ చేస్తే ప్రభుత్వంపై భారం పడదు

- హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడాల కనకయ్య

నవతెలంగాణ-సిద్దిపేట

ఆర్టిజన్లను కన్వర్షన్ చేస్తే ప్రభుత్వంపై భారం పడదని హమాలీ సంఘం (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు మామిడాల కనకయ్య అన్నారు. రాష్ట్ర విద్యుత్ జేఏసీ పిలుపులో భాగంగా సిద్దిపేట విద్యుత్ భవన్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు బుధవారంకు మూడో రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్లను ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కన్వర్షన్ చేసిన తర్వాతనే ఉద్యోగుల భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యూఈఈయూ జాయింట్ సెక్రెటరీ నర్సింలు మాట్లాడుతూ వీరు లేకుంటే విద్యుత్తును ప్రజలకు అందించేవారా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. విద్యుత్ ఆర్టిసన్స్ కార్మికుల ఉద్యమనికి ఆన్ మ్యాన్ కార్మికులము మద్దతుగా ఉంటామని అన్నారు. ఆర్టిసన్స్‌ను కన్వర్షన్ చేయాలనీ చేస్తున్న పోరాటానికి మా ఆన్ మ్యాన్ వర్కర్స్ మద్దతు సంపూర్ణగా ఉంటుందని, భవిష్యత్తులో పర్మినెంట్ ఉద్యోగులగా గుర్తించేందుకు మీ వెంట ఉంటామ ని తెలిపారు. ఈ దీక్షలో టీవీ ఏసీ జేఏసీ జిల్లా కన్వీనర్ బైరయ్య జిల్లా జాయింట్ సెక్రటరీ రవికుమార్ గౌడ్, కో-కన్వీనర్ పెరిక సందీప్, నాగేందర్ రెడ్డి, పాల్గొన్నారు.



సారస్వత పరిషత్‌లో సెమినార్ జరిగే వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్కుక్/ గజ్వేల్

తెలంగాణ సారస్వత పరిషత్‌లో సెమినార్ జరిగే వాల్ పోస్టర్‌ను గజ్వేల్‌లోని ఎడ్యుకేషన్ హబ్‌లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టర్‌ను తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారయ మాట్లాడుతూ 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 26 తేదీన తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గణతంత్ర భారత్ జాగృత భారత్" పేరిట హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో సెమినార్ కు విద్యార్థులు పెద్ద ఎత్తున హజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సెమినార్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేయనున్నారని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడం, సవాళ్లు, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, మహిళా సాధికారత, మైనారిటీలు, బలహీన వర్గాలు, కులగణన వంటి మొత్తం 16 అంశాలపై ఈ సెమినార్ లో చర్చించనున్నట్లు వారు తెలిపారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టేందుకు, ఫలాలను మరింత విస్తృతంగా అన్ని వర్గాల ప్రజలకు దక్కేందుకు ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని, కాబట్టి ఆ దిశగా జరుగుతున్న ప్రయత్నంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సెమినార్ లో ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలంగాణ జాగృతి పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య రాష్ట్ర నాయకులు పసుల చరణ్, బండారి శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి కొమ్ము నవీన్ కుమార్, చెప్యాల రాజేశ్వరరావు, (రాజు రావు),కుమార్ తదితర విద్యార్థులున్నారు.



ప్రజలకు వైద్యులు అందుబాటులో లేకుంటే కఠిన చర్యలు

- డీఎంఅండ్‌హెచ్‌ఓ పల్వాన్ కుమార్



నవతెలంగాణ-మద్దూరు

పేద ప్రజలు వైద్యం కోసం వచ్చే ఆసుపత్రుల్లో వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట డీఎంఅండ్‌హెచ్‌ఓ పల్వాన్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న మందులను వ్యాక్సిన్ ను రక్త నమూనాల సేకరణ కేంద్రాన్ని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులతో పాటు ఏఆర్ వి, ఏ ఎస్ వి, వ్యాక్సిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని కాలం చెల్లిన మందులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సంజీవిని యాప్‌లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కోరారు. తల్లి బిడ్డల సంక్షేమంపై కార్యక్రమాల పనితీరుపై మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రజలకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలని సేవ అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ నారాయణరావు, డాక్టర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపులతో అనారోగ్య సమస్యలకు చెక్

- ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

గ్రామాల్లో ఏర్పాటు చేసే హెల్త్ క్యాంపులతో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అనారోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం దుబ్బాక మండల పరిధిలోని పోతారంలో లోహిత్ సాయి హాస్పిటల్స్ సిద్దిపేట వారిచే ఏర్పాటుచేసిన ఫ్రీ హెల్త్ క్యాంప్ శిబిరాన్ని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆయన వెంట ఆసుపత్రి వైద్యులు భాస్కర్ అమీరి శెట్టి,ఆసుపత్రి మేనేజర్లు తిరుపతి,చంద్రశేఖర్, మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు సల్కం మల్లేశం యాదవ్,పోతారం మాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి,పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

అంగన్వాడీని పరిశీలించిన రిలయన్స్ ప్రతినిధులు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో ఉన్న అంగన్వాడీ 2, 3 సెంటర్లను పరిశీలనకు చేయడానికి రిలయన్స్ ఫౌండేషన్ నందు ఒక స్టేట్ టీం వాళ్ళు పరిశీలన చేశారని మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూఅందులో భాగంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ భవాని, ఐసీడీఎస్ కిరణ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోని పిల్లల చేత ఆటలు ,పాటలు ,కథలు చెప్పించి పిల్లలతోనే జరిగే అభివృద్ధిని పరిశీలించారు. పిల్లలు చాలా బాగా అన్ని విద్యాభ్యాసం బాగా చేస్తున్నారని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి రిలయన్స్ ఫౌండేషన్ భాస్కర్, అంగన్వాడీ టీచర్ సునీత, పాయాలు రాజేశ్వరి ఐలమ్మ రాజమ్మ తల్లులు గర్భిణీయులు బాలింతలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు.

రిలే దీక్షలకు సంఘీభావం తెలిపిన అశోక్



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముడవ రోజు రిలే నిరాహార దీక్షలు ఎస్సీ ఆఫీసు విద్యుత్ భవన్ ముందు దీక్షలను టీజీ యూఈఈయూ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు అశోక్ దండేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుధవారం రాష్ట్రంలో విద్యుత్ రంగంలో కీలకంగా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ చేయడంలో తప్పేం లేదని దీనివల్ల సంస్థకు ఎలాంటి భారం కూడా పడదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీవీ ఏసి జేఏసీ జిల్లా కో కన్వీనర్ పెర్క సందీప్, జిల్లా జాయింట్ సెక్రెటరీ రామగౌని రవికుమార్ , సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్, మహిళా జేఏసీ నాయకురాలు వరలక్ష్మి, కవిత ,రేణుక, సరిత, జేఏసీ నాయకులు చెట్కురి సుధాకర్ పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని గౌరారం రాజీవ్ రహదారిపై గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌరారం రాజీవ్ రహదారిపై ఉదయం సమయంలో సుమారు 60 సంవత్సరాలు వయసు గల వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం 'ఢీ' కొట్టడంతో వృద్ధుడికి కళ్ళు చేతులు విరిగి తలకు బలమైన గాయాలు తగిలి తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడిక్కడే మృతి చెందారు. గౌరారం గ్రామ పంచాయితీ సెక్రటరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

గణతంత్ర దినోత్సవలో అంబేద్కర్ ఫోటో పెట్టాలి


మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ



నవతెలంగాణ-చేర్యాల

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల వద్ద జెండాలు ఆవిష్కరించే చోట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫోటో పెట్టాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ కోరారు. అంబేద్కర్ ఫోటో పెట్టాలని మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్, జిల్లా విద్యా శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సిద్దిపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్,మండల నాయకులు మద్దూరి కనకయ్య, బొమ్మల ప్రవీణ్, ఎర్ర మనోజ్, పాల్గొన్నారు.

అచ్చుమాయిపల్లి మీదుగా వేములవాడకు బస్సులు నడపాలి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక నుంచి పెద్ద చీకోడ్, కమ్మర్ పల్లి, అచ్చుమాయిపల్లి, పర్శరాం నగర్ గ్రామాల మీదుగా వేములవాడకు బస్సులు నడపాలని అచ్చుమాయిపల్లి మాజీ ఉపసర్పంచ్ పర్స దేవరాజ్ కోరారు. సిద్దిపేటలో దుబ్బాక బస్సు డిపో ఇంచార్జ్ మేనేజర్ సుఖేందర్ రెడ్డికి వినతి పత్రం అందించి. బుధవారం దుబ్బాకలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి విన్నవించామని తెలిపారు. ఎమ్మెల్యే స్పందించి డిపో మేనేజర్‌తో ఫోన్లో మాట్లాడారు. ప్రజల సౌకర్యార్థం నాలుగు గ్రామాల మీదుగా వేములవాడకు బస్సులు నడపాలని డీఎం సుఖేందర్ రెడ్డిని ఆదేశించారు.ఆయన వెంట మాజీ సర్పంచులు తౌడ శ్రీనివాస్, కరికే భాస్కర్, కృష్ణంరాజు, స్వామి, నరేష్, ఇస్మాయిల్, తిరుపతి, మహేష్ ఉన్నారు.

కాలకృత్యాల కోసం వెళ్లి.. చెరువులో పడి రైతు మృతి



నవతెలంగాణ-దుబ్బాక

కాలకృత్యాల కోసమని ఇంట్లోంచి బయటకు వెళ్లిన ఓ యువ రైతు చెరువులో పడి మృతి చెందిన ఘటన అక్బర్ పేట-భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేటలో మంగళవారం జరిగింది. భూంపల్లి ఎస్ఐ హరీష్ తెలిపిన వివరాలు.. ఇదే మండలంలోని చిన్న నిజాంపేటకు చెందిన శేర్ల రంజిత్ (33) వ్యవసాయం చేస్తూ భార్య, పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు. ఈనెల 21 న సాయంత్రం బయటకు వెళ్లొస్తానని చెప్పి ఇంటికి తిరిగి రాలేదు. బుధవారం ఉదయం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పలుచోట్ల వెతుకుతున్న క్రమంలో పోతారెడ్డిపేట శివారులోని పెద్ద చెరువు వద్ద రంజిత్ బైక్, ఫోన్, చెప్పులు కనబడ్డాయి.చెరువులో వెతకగా మృతదేహం లభించింది. మృతుడి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతుడికి ఇద్దరు కూతుర్లు నంబికా,నక్షత్ర ఉన్నారు.

అర్హులు దరఖాస్తులు చేసుకోండి



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ పథకాల కోసం అర్హులైన వారు పథకాల జాబితాలో పేర్లు లేకుంటే మరోసారి దరఖాస్తు చేసుకోవాలని 17వ వార్డు వార్డు ఇంచార్జీ బైరి నాగమణి సూచించారు. బుధవారం స్థానిక శరబేశ్వరాలయంలో వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన కమలాకర్ యాదవ్



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎడవెల్లి వెంకట స్వామిని యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్కురి కమలాకర్ యాదవ్, గాంధీ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఆయన వెంట జనగామ నియోజకవర్గ ఉపాధ్యక్షులు భూక్య రాజేష్ రాథోడ్ ఉన్నారు.

హరీశ్‌రావుకు పెద్దమ్మ జాతర ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



మండలం పరిధిలోని తొర్నాల గ్రామంలో ఈ నెల 30 నుంచి జరిగే పెద్దమ్మ కళ్యాణోత్సవంకు రావలాని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావుకు గ్రామ కుల సంఘ పెద్దలు నిర్వాహకులు ఆహ్వాన పత్రిక ను అందజేశారు. అనంతరం ఇర్కోడ్ గ్రామ పరిధి లో నూతంగా నిర్మించిన కార్యసాదక ప్రాచీన జోడి హనుమాన్ దేవాలయ జీర్ణోద్ధరణ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమానికి రావాలని హరీశ్‌రావుకు ఆహ్వానం పత్రాన్ని అందజేశారు.

ప్రజా పాలన గ్రామసభలో ఘర్షణ

- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి వర్గీయుల మధ్య తోపులాట
- ఇద్దరిదీ ఒకే గ్రామం కావడంతో మైకు దగ్గర వచ్చిన పంచాయతీ
- ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న ఇరు పార్టీల నాయకులు



నవతెలంగాణ-మద్దూరు

ప్రజా పాలన గ్రామసభలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఘర్షణ పడి ఒకరిపై ఒకరు పిడుగులు గుద్దుకున్న సంఘటన మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభ మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన గ్రామసభకు స్పెషల్ అధికారి రాధిక, ఎంపీడీవో రామ్మోహన్, ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, లబ్దిదారుల లిస్టును చదివి గ్రామస్తులకు వివరించారు. ఈ క్రమంలో సమావేశానికి నర్సాయ పల్లి, గ్రామానికి చెందిన కాంగ్రెస్ జనగామ డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, హాజరయ్యారు సభ వేదికపై ఉన్న చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించిన అనంతరం కొమ్మూరి ప్రతాపరెడ్డిని మాట్లాడవలసిందిగా కోరడంతో కొమ్మూరి ప్రతాపరెడ్డికి ఇచ్చిన మాదిరిగానే తనకు మైకు ఇవ్వాలని, అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, అనడంతో జీవన్ రెడ్డి, నీకు ఏం అర్హత ఉందని మైకు ఇవ్వాలని మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డిని అనడంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో బిఆర్ఎస్, కాంగ్రెస్, నాయకులు తోపులాట చేసుకొని ఒకరిపై ఒకరు పిడుగులు గుద్దుకున్నారు. కుర్చీలు ఇరగొట్టి ప్రజా పాలన గ్రామసభను ఒక్కసారిగా ఘర్షణ గ్రామ సభగా మారడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. చేర్యాల సిఐ శ్రీను, మద్దూరు కొమురవెల్లి చేర్యాల ఎస్సైలు షేక్ మహబూబ్, రాజు, నీరేష్, పోలీసులు ఇరు వర్గాలను శాంతింప చేశారు. అనంతరం కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కావాలనే అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. నర్సాయపల్లి గ్రామపంచాయతీకి ఎనిమిది లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. రేషన్ కార్డు, ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్, బీఆర్ఎస్, నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రులు నిర్వాసిత కాలనీలలో పర్యటించాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-గజ్వేల్

మంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు మల్లన్నసాగర్ భూ నిర్వాసిత కాలనీలల్లో పర్యటించి వారి గోస వినాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో ఎర్రవల్లి నిర్వాసిత కాలనీలో వివిధ నిర్వాసిత కాలని బాధితులతో సమావేశం అనంతరం అంబేద్కర్ విగ్ర ముందు ధర్నా చేశారు. భూ నిర్వాసిత కాలనీలలో పర్యటించి నిర్వాసితుల బాధలు విని పరిష్కరించడానికి చొరవ చూపాలని కోరారు. మాజీ సిఎం, మాజీ మంత్రి హరిశ్‌రావులు నిర్వాసితుల సమస్యలకు కారణమైనట్టు ఆయన విమర్శించారు. మల్లన్న సాగర్‌లో 5,212 కుటుంబాలలో ఉపాధి హమీ జాబ్ కార్డులు వున్నప్పటికి పనులు చూపలేదన్నారు. ఉపాధి హమి పనులు చూపించక పోవడంతో పని లేక పస్తులు వుండాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. షరతును తొలగించి నిర్వాసితులందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చెసి ఆదుకొవలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాసి నాయకులు ముత్యాలమ్మ, లక్ష్మీ, నర్సవ్వ, శివకుమార్, కిషన్, నర్సిములు,అకారం మలయ్య,ఎల్లం పాల్గొన్నారు.

పథకాల మంజూరులో కాలయాపన చేయొద్దు

- అధికారులను నిలదీసిన సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్



నవతెలంగాణ-చేర్యాల

లబ్ధిదారులను గుర్తించి పథకాలను మంజూరు చేయకుండా కాలయాపన చేయవద్దని సీపీఐ(ఎం)చేర్యాల మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని చుంచనకోట గ్రామంలో బుధవారం అధికారులు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై గొర్రె శ్రీనివాస్ అధికారులను నిలదీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజల గోడును వినకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పద్ధతి సరైంది కాదని, ఎన్నోసార్లు రేషన్ కార్డులు, పక్కా ఇండ్లు,పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని పరిగణలోకి తీసుకొని నిజమైన లబ్దిదారులను గుర్తించి లబ్దిదారులకు లబ్ది చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారి పేర్లను నమోదు చేయకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ విషయంలో ఇంతవరకు పరిష్కారం చూపకుండా వ్యవహరిస్తున్నారని, ఉపాధి హామీ కూలీలకు పని చేసిన వారం రోజుల్లో డబ్బులు ఇవ్వకుండా పే స్లిప్పులు ఇవ్వకుండా పనులు చూపకుండా కొత్త జాబ్ కార్డులను మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా దరఖాస్తులు స్వీకరించి వారి కి ప్రభుత్వం ఇస్తున్న పథకాలు అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పండుగ యాదగిరి, గుడ్ల రవి, క రె బాలరాజు తదితరులు పాల్గొన్నారు

ప్లాస్టిక్ తగ్గిద్దాం..స్టీలు వాడకాన్ని పెంచుదాం

- పోతారంలో ఎమ్మెల్యే స్టీల్ వాటర్ బాటిల్ల పంపిణీ



నవతెలంగాణ-దుబ్బాక

పర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ ప్లేట్లు, వాటర్ బాటిల్‌ల వాడకాన్ని తగ్గించాలని, ప్రత్యామ్నాయంగా స్టీల్ ప్లేట్లు, బాటిల్లు, స్టీల్ గ్లాసులను వాడుదామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు. గాలి, నీరు, నేలను రక్షించుకునేందుకు ప్లాస్టిక్‌ను వ్యతిరేకించాలన్నారు. బుధవారం దుబ్బాక మండల పరిధిలోని పోతారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సల్కం మల్లేశం యాదవ్ తన సొంత ఖర్చుల (రూ.2 లక్షల)తో ఏర్పాటు చేసిన "వాటర్ ప్యూరిఫై మిషన్" ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ ఎస్ పాఠశాల, అంగన్వాడీ విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లేశం యాదవ్‌ను ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి శాలువా కప్పి అభినందించారు. అనంతరం మల్లేశం యాదవ్ మాట్లాడుతూ..రాజకీయాలకతీతంగా



పోతారం గ్రామం అభివృద్ధి చెందడమే తన లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.అందులో భాగంగానే తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫై ప్లాంటును, స్టీల్ వాటర్ బాటిల్లను ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. వారి వెంట ఎంఈఓ జోగు ప్రభుదాస్, కాంప్లెక్స్ హెచ్ఎం.జానకిరాములు, స్కూల్ హెచ్ఎం.నరేందర్ రెడ్డి, టీచర్ స్వామి, పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

ఉద్యోగుల విరమణ వయస్సును పెంచొద్దు



నవతెలంగాణ-గజ్వేల్

ఉద్యోగ విరమణ వయస్సును పెంచే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి, స్పేస్ సర్వే చేసిన ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలి అని గజ్వేల్ మండల టీపీటీఎఫ్ అధ్యక్షులు తాళ్ల నాగరాజు , జిల్లా కౌన్సిలర్ మంద శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇంకా ఉపాధ్యాయుల సర్వీసును పెంచే ప్రయత్నాన్ని మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. ఉద్యోగాల కోసం కలలుగన్న యువత భవిష్యత్ ప్రశ్నార్థంగా అవుతుందని వారు ఆవేదన చెందారు. పదవి విరమణ పొందిన వారికి సకాలంలో వారికి వచ్చే బెనిఫిట్స్ చెల్లించాలని వారు కోరారు. బాండ్లు ఇచ్చి సమయం వచ్చిన తర్వాత కూడా సకాలంలో ఇవ్వటం లేదని వారు గుర్తు చేశారు. గజ్వేల్ పాఠశాలలో టీపీటీఎఫ్ క్యాలెండరు ను కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ది కోసమే రెచ్చగొడుతున్న బీఆర్ఎస్

- డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అయితే చదువు రాని నేతల మాటలు నమ్మి రెచ్చిపోవద్దని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ నేతలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయన దృష్టికి పలు సమస్యలు రాగా, పదేండ్ల వ్యవధిలో కేసీఆర్‌ను నమ్మి మోసపోయినట్లు స్పష్టం చేశారు. అభివృద్ధి పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయగా, ఆ డబ్బంతా వారి జేబుల్లోకి వెళ్లిందని తెలిపారు. గజ్వేల్‌తో సంబంధంలేని ఇతర ప్రాంతాల నేతలు ఇక్కడ పెత్తనం చేయడంతో తీవ్రంగా నష్టపోయామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా తదితర పథకాలు అర్హులకు చేర్చనున్నట్లు పేర్కొన్నారు. అలాగే జాబితాలలో లేని పేదలు తిరిగి తమ పేర్లు నమోదు చేయించుకోవచ్చని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా పథకాలను వర్తింపజేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు.

హరీశ్‌రావు ఇప్పుడు మొసలి కన్నీరు ఎందుకు..?

- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట

అధికారంలో ఉన్నన్ని రోజులు పేదలను పట్టించుకోక, 10ఏండ్లు ఒక్క పేదవాడికి రేషన్ కార్డ్ కూడా మంజూరు చేయకుండా కాలయాపన చేసి, అధికారం పోగానే ఎమ్మెల్యే హరీశ్ రావు పేదలపై మొసలి కన్నీరు కార్చడం సిగ్గుచేటని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటప్రకారం ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే చూస్తూ ఓర్వలేక హరీశ్ రావు ప్రభుత్వంపై, సీఎంపై విమర్శలు చేయటం దివాలాకోరుతనానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు అందకుండా, పేద వారిని రెచ్చగొట్టి, తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నరాని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులూ కల్లూరి నర్సయ్య గోనెపల్లి సంపత్, చాద్ పాషా, ఉడుత నాగరాజ్, ప్రశాంత్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

సీపీడీసీ సమావేశంలో పలు నిర్ణయాలు చేసిన సభ్యులు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం సమక్షంలో సీపీడీసీసమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ చైర్మెన్ ఎస్.సి.రాజమౌళి తెలిపారు. కళాశాలను పరిశుభ్రత ఉంచుతామని నెలకొకసారి పూర్తిస్థాయిలో శుభ్రం చేస్తామని, స్ట్రీట్ లైన్ బిగిస్తామని చెప్పారు. కమిటీలో, లక్ష్మణ్ గార్డెన్ అధినేత తలకొక్కుల లక్ష్మణ్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ పరమేశ్వర చారి, గైనకాలజిస్ట్, డాక్టర్ శైలజ సివిల్ సర్జన్, డాక్టర్ నరేష్ బాబు డెంటల్ డాక్టర్, శ్రీధర్ మేడం, డాక్టర్ మమతా రఘువీర్ పాల్గొన్నారు. ఇందుకుగాను తలకొక్కుల లక్ష్మణ్ కళాశాలకు 8 ఫ్యాన్లు అందచేయగా, పరమేశ్వర చారి కళాశాలకు ప్రొజెక్టర్ డిజిటల్ క్లాస్ రూమ్ కి 50 కుర్చీలు బహుకరిస్తారని చెప్పారు. డాక్టర్ నరేష్ బాబు కళాశాల మీటింగ్ కొరకు రెండు పెడల్బాల్ ఫ్యాన్లు బహుకరిస్తారని హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు.. డాక్టర్ శైలజ, కళాశాలకు వాటర్ ప్యూరిఫైయర్ను .డాక్టర్ శ్రీధర్ డెంటిస్ట్ 20వేలు ఉత్తమ విద్యార్థులకు ప్రైజ్ మనీ ఇస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పల్స్ కమలా క్రిస్టియానా, శ్రీలత ,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అనర్హుల పేర్లు జాబితాలో గ్రామసభలో లొల్లి



నవతెలంగాణ-కొమురవెల్లి

ఐనాపూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో సంక్షేమ పథకాల లిస్టులో నిజమైన లబ్ధిదారుల పేర్లు లేవని అనర్హుల పేర్లు జాబితాలో ఉన్నాయని, గ్రామస్తులు అధికారులను నిలదీశారు. బుధవారం ప్రజాపాలన గ్రామసభను ఐనాపూర్ లో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, కొమురవెల్లి ఎస్ఐ రాజు, ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్తులు అడిగిన విషయాలపై అధికారులు వివరణ ఇస్తూ ఈ జాబితాలో పేర్లు లేని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని, సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని, ప్రస్తుతం జాబితాలో ఉన్న పేర్లు ఫైనల్ కాలేదని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల నాయకులు తేలు ఇస్తారి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకే వర్తింపజేయాలని, డిమాండ్ చేశారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన వాళ్లకు సంక్షేమ పథకాలను వర్తింపజేస్తే సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం..

- సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి
- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్
- దుబ్బాకలో మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



నవతెలంగాణ -దుబ్బాక

కేంద్రంలోని బీజేపీ సర్కార్ అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొడదామని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్ పిలుపునిచ్చారు. సరళీకరణ ఆర్థిక విధానాలతో పేద, మధ్య తరగతి ప్రజలపై భారం మోపుతూ బడా కార్పొరేట్లకు లాభాలు చేకూరుస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం దుబ్బాకలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ సర్కార్ నియంతృత్వ విధానాల వల్ల దేశంలో నిరుద్యోగం, నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని.. కార్మికులకు కనీస వేతనాలు,రైతులకు గిట్టుబాటు ధర అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు,దళిత,గిరిజను లు,మైనార్టీలపై అనేక దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు.విద్యా,వైద్య,ప్రభుత్వ రంగాలన్నింటిని ప్రైవేటీకరణ చేస్తుందని విమర్శించారు. మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తూ.. రాజ్యాంగ హక్కులను, రాష్ట్రాల హక్కులను హరిస్తున్న బీజేపీని ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం,ప్రజాస్వామ్యం, లౌకిక విలువల పరిరక్షణకై అనునిత్యం పోరాడే సీపీఐ(ఎం) వామపక్ష ఉద్యమాన్ని బలపరచాలని, సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ నాయకులు ఎండీ.సాజిద్, బత్తుల రాజు, మెరుగు రాజు, లక్ష్మీనరసయ్య, ఎల్లయ్య, పలువురున్నారు.

శభాష్ భార్గవ్

- పోలీస్ కమిషనర్ బి.అనురాధ

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

రెండు రోజుల క్రితం రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ హైదరాబాదులో నిర్వహించిన పోటీలో సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థి భార్గవ్ రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించింది. బుధవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ భార్గవ్‌ను అభినందించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒక గోల్ ఏర్పాటు చేసుకొని చదువులో ముందుకు సాగాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేదించడం సులభం అవుతుందన్నారు. భార్గవ్ ను ప్రోత్సహించిన స్కూల్ హెడ్మాస్టర్ రవీందర్ గౌడ్, సోషల్ సబ్జెక్టు టీచర్లు స్నేహలత, శ్రీదేవి, తల్లిదండ్రులను అభినందించారు.



చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మీనాజీపేట గ్రామంలో కర్రేని లక్ష్మి ఇంట్లో గత కొద్ది రోజుల క్రితం ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు గుర్తించి లక్ష్మి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించగా తూప్రాన్ గ్రామానికి చెందిన సిరిగిరి నర్సింలు (45) గా గుర్తించారు. అతని పోలీసులు విచారించగా చోరీకి పాల్పడినది తానేనని ఒప్పుకొన్నారు. అతని అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం..

- చర్యలు చేపట్టాలని పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ శ్రేణుల ఫిర్యాదు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో జనవరి 21న నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై అసత్య ప్రచారం చేసిన ఎలాక్ట్రానిక్ మీడియా యాజమాన్యంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు చేపట్టాలని బుధవారం పోలీస్ స్టేషన్ యందు ఎస్ఐ క్రిష్ణారెడ్డికి పిర్యాదు చేసినట్టు మండల యువజన కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. శానగొండ శరత్,జేరిపోతుల మధు పిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

ఒలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయికి చింతమడక ఎంజేపీ



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

సిద్దిపేట టీటీసి భవన్‌లో జరిగిన తెలంగాణ ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోషియన్ ఆధ్వర్యంలో సార్వహించిన ఇంగ్లిష్ ఒలంపియాడ్ టెస్టులో సిద్దిపేట రూరల్ మండలం చింతమడక ఎంజేపీ గురుకుల పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న కొత్వాల్ సిరివర్ధిని జిల్లా స్థాయిలో రెండో స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపల్ మాధవి తెలిపారు. ఎంపికైన సిరివర్ధని ఇంగ్లీష్ టీచర్ నీలిమ, ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు.

ఏఎస్ఐ బిఖ్యా నాయక్‌కు ఎస్సైగా పదోన్నతి



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఏఎస్ఐ నుంచి ఎస్ఐ పదోన్నతి పొంది మెదక్ జిల్లాకు బదిలీ అయిన బిఖ్యా నాయక్‌ను ఘనంగా సన్మానించడం జరిగిందని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రేమ్ దీప్, సిబ్బందితో కలిసి శాలువతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఐ లతీఫ్ మాట్లాడుతూ బిఖ్యా నాయక్ కానిస్టేబుల్ నుంచి ఎస్సై వరకు పదోన్నతి పొందినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేకంగా అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్, ఏఎస్ఐ సాయిలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాచాగిరిలో స్వాతి నక్షత్ర మహా హెూమం



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నాచారం శ్రీ లక్ష్మీనంసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వాతి నక్షత్ర మహా హెూమం నివహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజ ేశారు. ఈ హెూమంలో ఆలయ అర్చకులు, ఆలయ కార్య నిర్వహణా ధికారి విశ్వనాథ్ శర్మ, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణ మహెూత్సవం



నవతెలంగాణ-నంగునూరు

అయోధ్య బాలరాముడి ప్రతిష్టా మహెూత్సవ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నంగునూరు మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామంలో బుధవారం సీతారాముల కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా అక్కెనపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, హనుమాన్ ఆలయం వద్ద సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ మహెూత్సవం లో పలువురు దంపతులు పాల్గొని స్వామి వారికి ఓడిబియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు రాజిరెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటయ్య, రామచంద్రం, ఇంద్రసేనారెడ్డి, మల్లయ్య శివ, మహిళలు పాల్గొన్నారు.

జాతీయ రహదారిని మంజూరు చేయించండి



నవతెలంగాణ-దుబ్బాక

చేగుంట నుంచి దుబ్బాక మీదుగా సిరిసిల్ల వరకు జాతీయ రహదారిని మంజూరు చేయించాలని కోరుతూ బుధవారం దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు మాడబోయిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును దుబ్బాకలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దుబ్బాక నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి, మెరుగైన రవాణా సౌకర్యం,వ్యాపార విస్తరణ కోసం జాతీయ రహదారి ఏర్పాటు ఆవశ్యకతను ఎంపీకి వివరించడం జరిగిందన్నారు. ఎంపీని కలిసిన వారిలో పద్మశాలి యువజన సంఘం ప్రతినిధులు చంద్రశేఖర్, రాజు, వెంకటేష్, బీజేపీ నాయకులు బాలరాజు, ఉపేందర్ పలువురు ఉన్నారు.

అతివేగం..ప్రమాదకరం



-ఎస్ఐ క్రిష్ణారెడ్డి

నవతెలంగాణ-బెజ్జంకి

అతివేగం ప్రమాదకరమని వాహనదారులు ట్రాపిక్, రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపాలని ఎస్ఐ క్రిష్ణారెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో బుధవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఆయన, సిబ్బందితో కలిసి యువత, వాహనదారులకు రోడ్డు, ట్రాపిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనాల ధృవపత్రాలు అందుబాటులో ఉండాలని సూచించారు.

రౌడీల తోబెదిరిస్తే భయపడేవారు ఎవరూ లేరు

- దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- మద్దూరు మాజీ ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇతర గ్రామాల నుంచి రౌడీలను తీసుకువచ్చి బెదిరింపులకు పాల్పడితే ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరని మద్దూరు మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. చేర్యాల మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి మండల కేంద్రంలో బుధవారం కృష్ణారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల నియోజకవర్గం గల్లంతు కావడానికి ప్రధాన కారకుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి మాత్రమేనని, కేసీఆర్ భిక్షతో నాడు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడని పార్టీలు మారిన తర్వాత తన పద్దతులు మార్చుకోకపోవడం వల్ల ఎమ్మెల్యే కాలేదని భవిష్యత్తులో కాదని జోస్యం చెప్పారు. సొంత గ్రామం నర్సాయపల్లి లో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభకు ఇతర గ్రామాల నుంచి రౌడీలను తీసుకువచ్చి గ్రామంలో చిచ్చురేపాడని, మంతెన బాలిరెడ్డి అనే వ్యక్తి పై దాడి చేయించడంతో పాటు తనను పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ కు తీసుకుపోయే విధంగా చర్యలు తీసుకున్నాడన్నారు. దాడి చేస్తున్న వారిని వదిలిపెట్టి పోలీసులు తమను నెట్టుకుపోతున్నారని ఇదెక్కడి న్యాయమన్నారు. గ్రామంలో అభివృద్ధిలో పోటీపడుదామని, గ్రామస్తుల మనస్సు గెలుస్తామని, కానీ ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడితే తాము అదే పద్ధతిలో జవాబు చెబుతామన్నారు. తాను చావుకు సిద్ధమై బీఆర్ఎస్ పార్టీలలో నిబద్ధత గల కీలక నాయకునిగా పని చేస్తున్నానని తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గూడూరు బాలరాజు, నాయకులు మంతెన బాల్రెడ్డి, అరిగె కనకయ్య. గోనే హరి, ఆకుల రాజేష్ గౌడ్, బంగారిగళ్ల కిరణ్ కుమార్, నర్సాయపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

మున్సిపల్ అభివృద్ధిలో కౌన్సిల్‌ది చెరగని ముద్ర

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ- దుబ్బాక

మున్సిపల్ అభివృద్ధిలో కౌన్సిల్ సభ్యులు చెరగని ముద్ర వేశారని, దుబ్బాక పట్టణ అభివృద్ధి కోసం కౌన్సిలర్లు కృషి చేసిన తీరు అభినందనీయమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక మున్సిపల్ నుంచే తనకు అత్యధిక మెజార్టీ లభించిందని అందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన చివరి కౌన్సిల్ సమావేశానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతరం చైర్ పర్సన్ వనిత భూమిరెడ్డి,వైస్ చైర్ పర్సన్ సుగుణ బాలకిషన్ గౌడ్,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూ.24 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్,ఏఈ శ్రీకాంత్, టీపీఓ గిరిధర్,సీనియర్,జూనియర్ అకౌంటెంట్స్ ,ఆయా వార్డుల ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గౌతోజిగూడ కార్యదర్శిగా సునంద



నవతెలంగాణ-మనోహరాబాద్

మనోహరాబాద్ మండలం గౌతోజిగూడ గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా సునందరాణి భాధ్యతలు చేపట్టారు. గౌతోజిగూడకు సునంద ారాణి డిప్యూటేషన్‌పై వచ్చారు. ఆమెకు తాజా మాజీ సర్పంచ్ బొడ్డు వెంకటే శ్వర్లు, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్‌లు శాలువాతో సన్మానించారు. సునందారాణి గతంలో మండలంలోని వెంకటాపూరం అగ్రహారం గ్రామపంచాయతీ కార్మదర్శిగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్కిబండ కార్యదర్శి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్, నాయకులు తలారి నిర్సంలు, గణేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

చేర్చుతూ.. తీసివేస్తూ..



-ఎన్నిసార్లు దరఖాస్తులు ఇవ్వాలి

నవ తెలంగాణ- గజ్వేల్

రేషన్ కార్డు లో కొందరికి చేర్చుతున్నారు. మరికొందరిని మార్పు చెందుతే తీసివేస్తున్నారు. ఇంటి ఆడబిడ్డ మరో ఇంటికి వెళితే స్థానికంగా వారిని తొలగిస్తున్నారు. కోడలుగా వచ్చిన వివాహితులను చేర్చుతున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 6 నుండి 10వ వార్డు వరకు గ్రామ సభలు నిర్వహించారు. నవతెలంగాణ విలేఖరి బుధవారం పలు వార్డుల సభలను పరిశీలించగా పైన చెప్పిన విధంగానే కొనసాగుతుంది. అంతేకాకుండా కొత్త రేషన్ కార్డు కావాలని, ఇల్లు లేదని రెండు దశాబ్దాలుగా నాయకులకు దరఖాస్తులు ఇస్తూ వస్తున్నామని తాము ఇల్లు, రేషన్ కార్డు చూడలేదు. అంటూ పలు సభల్లో మహిళలు దరఖాస్తు పెట్టుకున్న లబ్ధిదారులు ఆవేదన కనిపించింది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ప్రస్తుత అధికార పార్టీ గ్రామ సభలో చెప్పుకొస్తుంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో ఎనిమిదో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ జకీర్ ఎన్నికల ముందు తీసుకున్న దరఖాస్తులు ఇంకా అమలు కావడం లేదని అమలైన చోట పేదల పేర్లు రాలేదని కమిషనర్ దృష్టికి తీసుకుపోగా అధికార పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు గత ప్రభుత్వంలో ఏం చేశారని అడుగుతున్నారని ప్రశ్నించారు. దరఖాస్తులు పెట్టుకున్న వారికి న్యాయం చేయాలని వైస్ చైర్మన్ కోరారు. మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ నరసయ్య, కౌన్సిల్ సభ్యులు రజిత, మామిడి విద్యా రాణి శ్రీధర్. రహీముద్దీన్ తదితరులు గ్రామ సభలో పాల్గొన్నారు. 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు రాలేదని ఇల్లు రాలేదని ఇప్పుడైనా వస్తుందా లేదా అని దరఖాస్తు చేసుకున్న పేదల్లో ఇంకా అనుమానాలు రేకెత్తుతున్నాయి.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-చిన్నకోడూరు

పదేళ్లుగా ప్రజలకు రేషన్ కార్డులు, ఇండ్లు అందించలేని బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు మానుకుని ఆత్మ పరిశీలన చేసుకోవాలని, అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని చెర్ల అంకిరెడ్డిపల్లి, అనంతసాగర్ గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో అజ్జు యాదవ్ పాల్గొన్నారు. అర్హులు అందోళన చెందకుండా సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం పారదర్శకంగా అర్హుల గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయనుందని అజ్జు యాదవ్ తెలిపారు.

కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాకకు ఏం చేశారు

-దుబ్బాక బ్లాక్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి



నవతెలంగాణ-మిరుదొడ్డి

రెండుసార్లు ఎంపీగా, ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉండి ప్రజలకు చేసింది ఏమీ లేదని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, సీనియర్ నాయకులు భూంపల్లి భీంరావులు అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ దుబ్బాక ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ, దుబ్బాక ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని తెలిపారు. దుబ్బాక అభివృద్ధిని, చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిని అడ్డుకోవాలని చూస్తే తరిమి కొడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాల గౌడ్, తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఒక్క రేషన్ కార్డ్ ఇవ్వని మీరు.. మాట్లాడం సిగ్గుచేటు

-యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ

నవతెలంగాణ-సిద్ధిపేట

గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒక్క రేషన్ కార్డ్ కూడా ఇవ్వలేని వారు రేవంత్ రెడ్డి గురించి మాట్లాడడం సిగ్గుచేటని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ అన్నారు. బుధవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వచ్చిన ఏడాది పాలనలోనే ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వడం పట్ల హరీశ్‌రావు ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రజలపై మొసలి కన్నీళ్లు కారుస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేస్తూ, లబ్దిదారులను తప్పుడు త్రోవ పట్టిస్తూనరన్నారు. ప్రజా పాలనను అడ్డుకోవటానికి బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇప్పటికైనా అలాంటి ప్రయత్నాలు మానుకొవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ వాహబ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు వంశీ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

తెల్లాపూర్ కమిషనర్ డబుల్ గేమ్ ఆడుతున్నాడు



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి డబుల్ గేమ్ ఆడటం వల్లనే తాము తెల్లాపూర్ వాసుల కోసం కష్టపడి నిర్మించిన కళ్యాణ మండపాన్ని నేడు ప్రారంభించు కోలేకపో యామని తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లెపల్లి లలిత, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తెల్లాపూర్ నూతన మున్సిపల్ కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మండపాన్ని తమ హయాంలో ప్రారంభించడం కమిషనర్ సంగారెడ్డికి మొదటి నుంచి ఇష్టం లేదన్నారు. గతంలో ఈ ప్రారంభ కార్యక్రమం కోసం తానే స్వయంగా మంత్రి దగ్గరికి వెళ్తానని చెప్పానన్నారు. అక్కడ ఒక మట తిరిగి ఎమ్మెల్యే వద్ద మరో మాట చెప్పడంతో ఈ ప్రారంభోత్సవం వాయిదా పడుతూ వచ్చిందని తెలిపారు. తర్వాత మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి స్వయంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ విదేశాలకు వెళ్తాడని ఆ సమయంలో ప్రారంభించమని సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీన్ని కాంగ్రెస్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ రాజకీయ లబ్ధి కోసం దీనిని ప్రారంభించకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి కోసం తాము గతంలో రాజీనామా సైతం చేసినట్టు చెప్పారు. కొద్దిరోజుల క్రితం తెల్లాపూర్ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఈనెల 22వ తేదీన నూతన కళ్యాణ మండపాన్ని ప్రారంభించుకు ందామని తీర్మానం చేసుకున్నామన్నారు. అందరి ఆమోదం అనుగుణంగానే ఈ ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని వివరించారు. తీర్మాన సమయంలో చేతులెత్తిన కాంగ్రెస్ కౌన్సిలర్లు మరి ఇప్పుడు దీన్ని ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ దీనిపై స్పందించి ఈనెల 27వ తేదీలోపు కళ్యాణ మండపాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలివారు. కాంగ్రెస్ నాయకులు ముందుకొచ్చి తెల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తే చాలా బాగుంటుంది తప్ప అభివృద్ధిని అడ్డు పడొద్దని వారు ప్రాధేయ పడ్డారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ వాళ్ళ ప్రాంతంలో అందరితో కలిసి ఉంటూ ఇక్కడ మాత్రం చిచ్చులు పెట్టడం సరికాదన్నారు. పార్టీలు ఏవైనా గెలిచిన తర్వాత అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే అనుకున్న అభివృద్ధిని సాధిస్తామన్నారు. ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ విషయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ కలగజేసుకొని శిలాఫలకంపై తెల్లాపూర్ పాలకవర్గం పేర్లు ఉండేవిధంగా చూడాలని కోరారు. జిల్లా మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ఏ పార్టీ వారైనా తెల్లాపూర్ అభివృద్ధికి ప్రోటోకాల్ ప్రకారం అందరి సహాయ సహకారాన్ని తీసుకుంటామని అన్నారు. తెల్లాపూర్ పాలకవర్గం నాయకుల పేర్లు లేకుండా తమ పదవీకాలం పూర్తి అయిన తర్వాత కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తే అది తెల్లాపూర్ నాయకులకు, వాసులకు అవమానపరచడమే అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పీఏసీఎస్ చైర్మెన్‌లు, తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి సరైన అభ్యర్థులను ఎన్నుకోండి

- బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య



నవతెలంగాణ-సిద్ధిపేట

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సరైన అభ్యర్థులను ఆలోచించి ఎన్నుకోవాలని బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని మినర్వహ హొటల్లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈరోజు కొమురవెల్లి మల్లన్న వద్ద పూజలు చేయించి, ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒకే విధానాన్ని పాటించాయని, మాటలు తప్ప చేతలు లేవు అన్నారు. గ్రాడ్యుయేషన్ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి సతీమణి గోదావరి మాట్లాడుతూ కాంగ్రెస్ అనేక అబద్దాలతో అధికారంలోకి వచ్చిందని, 10 సంవత్సరాల పాలనలో ఉపాధ్యాయుల, నిరుద్యోగుల సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలను పార్టీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ పాలనలో ప్రజలందరికీ మేలు జరుగుతుందన్నారు. తపస్ జిల్లా అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పార్టీ ఇచ్చిన హామీలను చూసి వారికి తమ సంఘం పూర్తి మద్దతు ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, తపస్ సంఘాల నాయకులు మహేందర్ రెడ్డి, శ్రీనకర్ రెడ్డి, మురళీధర్, నర్సారెడ్డి, లక్ష్మణ్, నరేష్, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ దాడులు



నవతెలంగాణ-వర్గల్

పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ అధికారులు, బేగంపేట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నెంటూర్ గ్రామంలో వ్యవసాయ పొలం వద్ద షెడ్డు లో కొంతమంది పేకాట నిర్వహిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు బేగంపెట్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి రూ.10,680 ల నగదు, 6 మొబైల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు, స్వాధీనం చేసుకొని ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసారు. అరెస్ట్ అయిన వారిని నెంటూర్ గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో మాసంపల్లి నరేష్, కీచ్చుగారి స్వామి, ఎర్రోళ్ల స్వామి, నాగుల పల్లి మాధవ రెడ్డి, మాసంపల్లి అశోక్,కీచ్చుగారి రాజులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇళ్లలో, బహిరంగ ప్రదేశాల్లో పేకాట, జూదం, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యాక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్ధిపేట జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు 8712667445 నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు











నవతెలంగాణ-చేర్యాల

మద్యం సేవించి వాహనాలను నడుపరాదని మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ క్రిస్టోఫర్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని లారీ అసోసియేషన్ డ్రైవర్లకు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనల గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమని,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, అధిక బరువు వేసి వాహన నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ శ్రీకాంత్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జితేందర్ రెడ్డి, కానిస్టేబుల్ విక్టోరియా, పాల్గొన్నారు.

నంగునూరు : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్ సిబ్బందితో కలిసి నంగునూరు మండలం సిద్దన్న పేట గ్రామంలో వాహనదారులు, యువకులు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారులు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్ ,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని వివరించారు.

గజ్వేల్ రూరల్: రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో 38 వ జాతీయ రోడ్డు భద్రతా మసోత్సవాలు నిర్వహించారు. బుధవారం ప్రజ్ఞాపూర్ చౌరస్తా రోడ్డులో సేఫ్టీకి సంబంధించిన కరపత్రాలు పంచుతూ వాహనదారులకు రోడ్ సేఫ్టీ, డ్రంకన్ డ్రైవ్, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ధరించడం ,ఓవర్ స్పీడ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ కె.వీర్ భద్రయ్య మాట్లాడుతూ ద్వి చక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, ఇతర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది ప్లాంట్ హెడ్ పి. రాజేందర్, వి. ఎస్ దామోదర్ సేఫ్టీ ఆఫీసర్, డిప్యూటీ మేనేజర్ హెచ్. ఆర్ సురేందర్ రెడ్డి, వై.వేణు కుమార్ ఎగ్జిక్యూటివ్- హెచ్. ఆర్, పీవీఆర్ఎస్ శాస్త్రి, రాజ శేఖర్, గణేష్, పాల్గొన్నారు.

తొగుట: ఆటోలో పరిమితికి మించి ప్యాసింజర్‌ను ఎక్కించుకోవద్దని తొగుట ఎస్ఐ రవికాంత్ రావు సూచించారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా తుక్కాపూర్ గ్రామంలో ఎస్ఐ, సిబ్బందితో కలిసి వాహనదారులకు, యువకులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఆటోలు నడపవద్దని కోరారు. పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్ ఎక్కించుకోవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, సంబంధిత పత్రాలు ఉండాలన్నారు.

దౌల్తాబాద్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడుపుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించినప్పుడే హనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుతారని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. బుధవారం మండలంలోని ముబారస్ పూర్ గ్రామంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రమాదాల నివారణ గురించి కృషి చేయాలని తెలిపారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనం నడిపేటప్పుడు తప్పకుండా సీటు బెల్టు ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఇన్సూరెన్స్, మోహనాల ఫిట్నెస్ కలిగి ఉండి వాహనాలు నడపాలని పరిమితికి మించి వాహనం వేగంగా నడపొద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సాయిలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.